



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 91, పేజీలు - 08

మంగళవారం, జులై 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## పేదలకు మూడు సెంట్ల స్థలం

**- ఇళ్ల స్థలాలపై చంద్రబాబు గుడ్ న్యూస్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని పేద ప్రజలకు టీడీపీ కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గృహ నిర్మాణ శాఖపై సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. మంత్రి పార్థసారథితో కలిసి ఆయన గృహ నిర్మాణ శాఖ మీద సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇళ్ల స్థలాల పంపిణీలో చంద్రబాబు శుభవార్త చెప్పారు. ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో అయితే 3 సెంట్లు, పట్టణాల్లో అయితే 2 సెంట్లు స్థలం కేటాయించాలని నిర్ణయించారు. కొత్త లబ్ధిదారులకు ఈ విధానం అమలు చేయనున్నట్లు ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేసింది. అయితే లే అవుట్లు వేయని చోట కూడా ఇళ్ల స్థలాలు కేటాయించనున్నట్లు మంత్రి చెప్పారు. మరోవైపు వచ్చే వందరోజుల్లోనే లక్షా 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే ఏడాదిలోప

## తెలంగాణ అసెంబ్లీలో "పవర్" ఫుల్ ఫైట్



- వాడీవేడీగా తెలంగాణ అసెంబ్లీ
- అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం
- న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దన్నది వాళ్లేనన్న సీఎం
- కమిషన్ ముందు వాదనలు వినిపించి కేసీఆర్ నిజాయతీని నిరూపించుకోవాలని సూచన
- చంద్రబాబు హయాంలోనే 24 గంటల విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడి
- కోట్లు దోచి సత్యహరిశ్చంద్రుల వారసులమంటున్నారని వ్యాఖ్య

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ సంస్కరణలపై వాడీవేడీ చర్చ జరిగింది. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యుత్ సంస్కరణల పేరుతో అప్పనంగా ప్రభుత్వం సొమ్మును దొచుకున్నారని అటెండర్ ఉద్యోగాన్ని కూడా తమ వాళ్లకే ఇచ్చుకొని విద్యుత్ శాఖనే సర్వనాశనం చేశారని ఆరోపించారు. ప్రతి ప్రాజెక్టులో బీనామీలతో టెండర్లు పిలిచి వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు రేవంత్. ఇంత చేసినా నిజాయితీపరులు మాదిరిగా మాట్లాడుతున్నారని అన్నారు. సత్యహరిశ్చంద్రుల వారుసలమని చెప్పుకుంటున్న వారు విద్యుత్ కమిషన్ విచారణకు ఎందుకు హాజరుకావడం లేదని అన్నారు. విద్యుత్ సంస్కరణ పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ కోరింది వారేనని అలాంటి విచారణకు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించారు. దీనిపై కోర్టుకు వెళ్లి కూడా ఎదురు దెబ్బతిన్నారని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు తాము విచారణాధికారిని కూడా మార్చామన్నారు.రాష్ట్రంలో విద్యుత్ వెలుగులకు కేసీఆర్ పాలన కారణం కాదని అంత కంటే ముందు సోనియా గాంధీ, జైపాల్‌రెడ్డి చొరవతోనే తెలంగాణ విద్యుత్ కొరత తీరిందని చెప్పారు. ఇదే విషయాన్ని తాను టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సభ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. అప్పట్లో తాను నిజాలు మాట్లాడితే తనను మార్షల్స్‌తో బయటకు నెట్టేశారని అన్నారు. ఇప్పుడు విద్యుత్ గురించి చెబుతున్న వారంతా రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ వాళ్లు ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని అదంతా బూటకమన్నారు రేవంత్ రెడ్డి. చంద్రబాబు, వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ వెలుగు వచ్చాయని గుర్తు

## కమలం.. మరో పద్మవ్యూహం

- దేశం మొత్తం పద్మవ్యూహంలో చిక్కుకుందన్న రాహుల్
- బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీజేపీ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని రైతులు, మహిళలు, యువత అంతా భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో సోమవారం బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా మాట్లాడిన ఆయన మహాభారతాన్ని ఉదాహరణగా తీసుకుని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'వేల ఏళ్ల క్రితం హర్యానాలోని కురుక్షేత్రలో పద్మవ్యూహంలో అభిమన్యుడిని ట్రాప్ చేసి చంపారు. చక్రవ్యూహం లోపల హింస, భయం కారణంగా అభిమన్యుడు చనిపోయాడు. 21వ శతాబ్దంలో పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ రూపంలో దేశంలో అధికారంలో ఉంది. రైతులు, కార్మికులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాలనూ బీజేపీ భయపెడుతోంది. అప్పుడు ఆరుగురు పద్మవ్యూహాన్ని కంట్రోల్ చేశారు. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారు.' అంటూ రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## రూపు మారనున్న పట్టాదారు పాసు పుస్తకాలు

- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- జగన్ ఫోటో ప్లేస్‌లో ఏపీ రాజముద్ర
- కొత్త పాస్ పుస్తకాల జారీకి చంద్రబాబు నిర్ణయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని భూ యజమానులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలు మారనున్నాయి. ఇకపై రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో రెవెన్యూశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో పాసుపుస్తకాలను ముద్రించారు. అయితే తాము అధికారంలోకి వస్తే రాజముద్రతో పాసుపుస్తకాలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో హామీ ఇచ్చిన విధంగా రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రూపొందించిన ఓ పట్టాదారు పాసు పుస్తకాన్ని సీఎం చంద్రబాబుకు రెవెన్యూ శాఖ అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలతో పాటుగా ఆ భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా అధికారులు ఈ పట్టాదారు పాసుపుస్తకాన్ని తయారు చేశారు. అలాగే రాజముద్రతో దీనిని రూపొందించారు. దీనిపై చంద్రబాబు కూడా కొన్ని సలహాలు ఇచ్చినట్లు తెలిసింది. మరోవైపు చంద్రబాబు చేసిన సమీక్ష వివరాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో వెల్లడించారు. పాసు పుస్తకాల్లో వైఎస్ జగన్ ఫోటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్న మంత్రి ఇకపై రాజముద్రతో పాసుపుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. ఇక గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ మీద అధ్యయనం చేసి

## అసెంబ్లీలో కోమటిరెడ్డి వర్సెస్ జగదీష్ రెడ్డి సవాల్

- కోమటిరెడ్డికి జగదీష్ రెడ్డికి మధ్య ఘాటు విమర్శలు
- జగదీష్ రెడ్డిపై కీలక ఆరోపణలు చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- జగదీష్ రెడ్డి పెద్ద దొంగ అంటూ ఘాటు ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీ వేడీగా సాగుతున్నాయి. బడ్జెట్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా మాటల యుద్ధంతో అసెంబ్లీ దద్దరిల్లిపోతోంది. చర్చలో భాగంగా కరెంట్ అంశంపై అధికార ప్రతిపక్షాల మధ్య పెద్ద ఎత్తున మాటల తూటాలు పేలాయి. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి సోదరులు మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై విమర్శలతో విరుచుకుపడ్డారు. అందులోనూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జగదీష్ రెడ్డికి మధ్య టైట్ ఫైట్ జరిగింది. సభలోనే కాకుండా లాబీలోనూ మీడియాతో మాట్లాడుతూ జగదీష్ రెడ్డిపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటు విమర్శలు, ఆరోపణలు చేయటం

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణా

**- శ్రీశైలానికి భారీగా వరద, గేట్లు ఎత్తివేత**



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం రిజర్వాయర్ గేట్లను అధికారులు ఎత్తారు. గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. క్రిష్ణా నదిపై ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు, సుంకేసుల డ్యాం నుంచి అధికంగా వరద

## గొంతు చించుకుని మాట్లాడితే, అబద్ధాలు నిజాలవుతాయా.?

**- సీఎం రేవంత్ పై హరీశ్ రావు ఫైర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా సీఎం రేవంత్ తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సమావేశంలో ఇదే జరుగుతోందన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. 'గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళ్లేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరేలాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పు దోవ పట్టించారు. మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు నేరుగా పంపింగ్ చేయడం సాధ్యం కాదని చెప్పారు. నిన్నటి సమావేశంలో కూడా విద్యుత్ మీటర్లపై తప్పుడు పత్రంతో సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా వ్యవహరించొచ్చా? సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాము. మేము ఒప్పందం చేసుకుంటే మీటర్లు ఎక్కడైనా పెట్టామా?.. నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు

## హైదరాబాద్‌లో పోలీస్ స్టేషనులకు మామూళ్లు వెళ్తున్నాయి



- రేవంత్ రెడ్డి సర్కారుపై అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటు విమర్శలు
- హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ విఫలమైందని ఆరోపణ
- పాతబస్తీ రోడ్లపై తానే స్వయంగా ఉంటానంటూ హెచ్చరిక

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా నడుస్తున్నాయి. బడ్జెట్‌లోని పలు పద్దులపై చర్చ చేపట్టగా నేతల సీరియస్ స్పీచులతో సభలో వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలోనే ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవేసీ రేవంత్ రెడ్డి సర్కారుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్ననే దోస్త్ అంటూ మిత్రపక్షంగా వ్యవహరించిన అక్బరుద్దీన్ పాతబస్తీలో శాంతిభద్రతల విషయంలో మాత్రం ఏరేంజ్‌లో నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి సర్కారురుకు వార్నింగ్ కూడా ఇచ్చారు. పాతబస్తీ గల్లీల్లో తానే స్వయంగా

## ఢిల్లీ కోచింగ్ సెంటర్ మరణాలపై రచ్చ

**- విచారణకు కేంద్రం కమిటీ**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీలోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లైబ్రరీలో వరదనీరు చేరడంతో ముగ్గురు ఐఏఎస్ అభ్యర్థులు చనిపోయిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనకు ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ నిర్లక్ష్యమే కారణమన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు కేంద్రం కూడా దీనిపై స్పందించింది.




## అసెంబ్లీ విమర్శలు, ప్రతివిమర్శలకే సరిపోతోంది

**- కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ తీరు చూస్తుంటే విమర్శలు, ప్రతివిమర్శలకే సరిపోతోందని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై చర్చను, పరిష్కారాన్ని పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిది కాదన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్త కాదని సభకు మాత్రమే కొత్త అన్నారు. సీనియర్ సభ్యుల నుంచి తమలాంటి కొత్తవారు నేర్చుకునేలా సభ నడవాలని ఆకాంక్షించారు. భూమికి ఎవరూ ముగ్గు పోయలేదని, ఒకరు చేసిన పనిని మరొకరు ముందుకు తీసుకువెళుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతుకు కావాల్సిన విద్యుత్ అందటం లేదని వాపోయారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప ఎలక్ట్రిక్ డిపోలను ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ఇళ్ల మీద ఉన్న విద్యుత్ లైన్లను మార్చాలని సూచించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు.

# పేరు గొప్ప.ఊరు దిబ్బ.?

## అకాల వర్షాల వేళ మంథని స్మశాన వాటిక.

మంథని( ప్రశ్న న్యూస్) మంథని స్మశానం తీరిళ.పరిశుభ్రత పై పట్టింపు లేని మంథని మున్సిపాలిటీ. చివరి మజిలీ కూడా గౌరవంగా సాగనంపని వైనం.మండిపడుతున్న మంథని ప్రాంత ప్రజలు గత పాలక వర్గాలు అనవసర వ్యయాలపై కోట్లాది రూపాయల కాకి లెక్కలు రాసుకొని.ప్రజా సమస్యలపై పట్టింపు లేక పోవడంతో ప్రజలకు ముఖ్యమైన స్మశాన వాటిక పరిస్థితి ప్రస్తుతం ఇలా ఉండగా ప్రస్తుత పాలక వర్గం కూడా స్మశానం పరిశుభ్రతపై, అభివృద్ధి పై దృష్టి సారించక పోవడంతో మృతుల బంధువులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాల్లో స్మశాన వాటికలు ప్రజలకు సౌకర్యంగా ఉండి.వర్షాలు ఉన్న ఎండలు ఉన్న అవసరమైన షెడ్లు వేసి.మంచి మొక్కలతో పార్కులు.కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేసిన వ్యవస్థ ఉండగా మంథని గోదావరి తీరంలో మాత్రం అలాంటి ఏర్పాట్లు లేకపోవడం. ముంపు పేరిట ఎలాంటి పనులు చేపట్టక పోవడం.కనీసం పరిసరాలను కూడా శుభ్రం చేయకపోవడంతో



వర్ష కాలంలో ఎవరైనా చనిపోతే వానలో తడుస్తూ అంత్యక్రియలు చేయడం మృతుల బంధువులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన మున్సిపల్ పాలకవర్గం



ప్రచారాల ఫోటోలపై శ్రద్ద కాకుండా స్మశాన వాటిక అభివృద్ధి, పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని పలువురు కోరుతున్నారు.

### జూలై 30 న రైతు రుణమాఫీ

# రెండవ విడత విడుదల.

#### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు , ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు

# ప్రతీక బోనాలు

#### - కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్



కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు సంబరాలు కొనసాగు తున్నాయి. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో సోమవారం బండి రమేష్ ఇతర బస్తి నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహంతో పాటు పలహారం బండిని ఊరేగించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు వివిధ దేవుళ్ళ వేషధారణలు డీజే సౌండ్స్, మిరు మిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, డప్పుల మోతలతో అమ్మవారి జయజయ ధ్వనులతో బస్తీలు మోతమోగాయి ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కర్క వేణుగోపాల్ ముఖ్య అతిధులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం పలహారం బండిని ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో, సూరజ్ తివారి, లక్ష్మణ్ రాజు ముదిరాజ్, డిజైన్ అధ్యక్షులు రమేష్, మాధురి రాము, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు



గద్వాల (ప్రశ్న న్యూస్) 31 వ వార్డు కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ



పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చెదారాన్ని బయట వేయకుండా చెత్తను మున్సిపాలిటీ కి చెందిన చెత్తను సేకరించే చెత్త ఆటోలో వేయాలని ఆయన తెలిపారు వార్డులో ఏ సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు తెలిపారు.

## ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ నూతన అధ్యక్షుడిగా జాన్సన్ కొయ్యడ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ (స్కోవా)లో ఆదివారం జరిగిన సొసైటీ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా కింగ్ జాన్సన్ కొయ్యడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ విషయాన్ని స్కోవా ఎన్నికల సంఘం ఆదివారం అధికారికంగా వెల్లడించింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల నుంచి మేంటనెన్స్ పెంచకుండా అభివృద్ధి పనుల్ని చేపట్టడం వల్ల నివాసితులు తమపై పూర్తిగా నమ్మకం ఉంచారని తెలిపారు.అనంతరం ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా కమ్యూనిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. రెసిడెంట్స్ తమ మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే రెండేళ్లు పలు అభివృద్ధి పనుల్ని చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు కింగ్ జాన్సన్ కొయ్యడ, ఉపాధ్యక్షుడు హిమాన్షు, ప్రధాన కార్యదర్శి సురేష్,కార్యదర్శి సతీష్ వావ్ధానే, జాయింట్ సెక్రటరీ దీపక్ ఖత్రీ,ట్రెజరర్ ఎం నవీన్,జాయింట్ ట్రెజరర్ అంకుర్ అగర్వాల్, ఇతర కమిటీ సభ్యులుగా సింధూరి, మధుమితా నాయక్, ధనుంజయ్ పాణిగ్రహీ,అర్దెందు శేఖర్ దాస్,కె హిమబిందు,నితిన్ మిశ్రా,ఆనంద్ పాండే, సామ్యూల్ బీరా, తదితరులు పాల్గొన్నారు.

## అనీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కట్ట మైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపు



కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం ఆదివారం శ్రీ సాయి క్రికెట్ క్లబ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయినగర్, బాలానగర్ లో ఘనంగా ప్రారంభమైంది. ఆషాడ మాసం చివరి వారంలో శ్రీ కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించడం దాసరి కుటుంబ సభ్యులకు, భక్తులు ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా దాసరి అనీష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆదివారం సాయంత్రం ధూప నైవేద్యముల మధ్య అమ్మవారికి బొట్టు, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటసేన రెడ్డి, చంద్రప్రకాష్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, భరత్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, అఖిల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, దాండు సాయి కిరణ్ మిత్రబృందం పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం

#### - కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్ పల్లి,(ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజక వర్గం కెపిహెచ్బి కాలనీ నివాసి కొత్తగొల్ల రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఏంగిల్ విల్స్ హాస్పిటల్స్ మూసాపేట్ లో మరియు కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ నివాసి వేశ్నో సోహాన్ దాస్(74) దాస్ పక్షవాతం రావడం వలన కూకట్ పల్లి లోని రాందేవ్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం కొత్తగొల్ల రమేష్ మరియు సొహాన్ దాస్ కుమారుడు రాము కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు దరఖాస్తు చేసుకున్నారు. బండి రమేష్ సహకారంతో కొత్తగొల్ల రమేష్ కు రూ.30 వేలు అదేవిధంగా సోహన్ దాస్ కు రూ.12 వేలు 000 మంజూరయ్యాయి. సంబంధిత బాధితులకు చెక్కును జీవీఆర్ కార్యాలయంలో బండి రమేష్ కొత్తగోల్ల రమేష్ మరియు వేశ్నో రాము లకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, ఫణి కుమార్, వాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ముఖ్యమంత్రికి, బండి రమేష్ కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మియాపూర్ ఆర్టీసీ డిపో 2 లో డయల్ యువర్ డీఎం కార్యక్రమం





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోగల మియాపూర్ ఆర్టీసీ డిపో-2 లో సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించినట్లు డిపో మేనేజర్ వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.డిపో పరిధిలోని మియాపూర్, బాచుపల్లి, మల్లంపేట్ తో పాటుగా నిజాంపేట్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలకు సంబంధించి తమ సమస్యలతో పాటుగా సూచనలు,సలహాలు తెలిపేందుకు గాను డయల్ యువర్ డిఎం కార్యక్రమం దోహద పడుతుందని డిపో మేనేజర్ సూచించారు.ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు 9959226420 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చని డిపో మేనేజర్ వెంకటేశం వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పౌరులకు ప్రయాణికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఏం పండరి నాథ్,ఏ ఏంటి ప్రశాంత్,వెల్ ఫేర్ లీడర్స్ ప్రవీణ్ కుమార్ గౌడ్,జ్యోతి, పాల్గొన్నారు.

## ఆలయ భూముల కౌలుకు వేలం పాటలు



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంభ సమేత శ్రీ కాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం ఆలయ భూముల కౌలు వేలం పాటలను సోమవారం గ్రామంలో ఆలయ పర్యవేక్షణాధికారి, ఆలయ ఛైర్మెన్ జయరమి రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలోనిర్వహించారు. ఆలయ భూములకు సంబంధించి 71 ఎకరాల 36 సెంట్లు గాను 53 ఎకరాలు 36 సెంట్లు లకు రూ 7లక్షలుకు కౌలు రైతులు పడుకున్నట్లు దేవాదాయ శాఖ ఈ ఓ శశాంక్ పేర్కొన్నారు. ఈ నగదును బ్యాంకులో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి,ఆలయ ఛైర్మెన్ జయరమి రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి, కౌలు రైతులు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు జాతర



మల్కాజ్గిరి (నేరేడ్మెట్) నల్ల పోచమ్మ తల్లికి, కట్ట మైసమ్మ తల్లికి, ఎల్లమ్మ తల్లి బోనం సమర్పించిన పూస యమునా రాణి శివతేజ గంగపుత్ర దంపతులు పూస శాంతి ప్రియ పూస శ్రీలక్ష్మీ పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది.

## పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం



పోలవరం (ప్రశ్న న్యూస్) గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల - రాజానగరం, బుట్టాయిగూడెం మండలం, పాఠశాల ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాల రాజుతనిఖీ లో భాగంగా పదవ తరగతి క్లాస్ విద్యార్థుల తో పాటు క్లాస్ విన్నారు.ఇంగ్లీష్ లో కొంత వెనుకబాటును గుర్తించి విద్యార్థులకు ఇంకా సులభతరంగా బోధన చెయ్యాలని టీచర్స్ కి సూచించారు, అలాగే విద్యార్థుల హాస్టల్ వసతి, సదుపాయాలు, భోజనాలు, టాయిలెట్స్ గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా సదుపాయాలు కావాలంటే చెప్పాలని ప్రిన్సిపాల్ చెప్పారు.తదానంతరం విద్యార్థుల వసతి భవనాని, మెస్ ను తనిఖీ చేసి భోజనం చేశారు. డైనింగ్ మెస్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించాలి. జేసీబీ ని పంపిస్తాను శుభ్రం చేయించండి అని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ చెప్పారు.

## శ్రీశైలం దేవస్థానం లో శ్రావణమాస ఏర్పాట్లపై

# సమీక్ష నిర్వహించిన ఈఓ పెద్ది రాజు

**- శ్రావణమాసోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు**

**- భక్తులకు వసతి, దర్శనం ఏర్పాట్లు, అన్నప్రసాదవితరణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

**- శ్రావణమాసంలో రెండవ మరియు నాల్గవ శుక్రవారాలలో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు**





శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) లోకకల్యాణం కోసం శ్రావణమాసమంతా అఖండ శివనామ భజనలు ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబరు 4వ తేదీ ఉదయం వరకు నిర్వహించబడే శ్రావణమాసోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని దర్శిస్తారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఈ మాసంలో క్షేత్రాన్ని దర్శించే అవకాశం ఉందన్నారు .శ్రావణమాసోత్సవాలలో భక్తులకు కల్పించనున్న సౌకర్యాలను కార్యనిర్వహణాధికారి సమీక్షించారు. ఈ సమీక్షలో ప్రధానార్చకులు, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఇప్పటికే ఈ మాసోత్సవాలకు సంబంధించి ఈ నెల 8వ తేదీన ప్రాథమిక సమావేశం నిర్వహించబడింది. ఆ సమావేశంలో మాసోత్సవాల నిర్వహణకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.కాగాఈ సమీక్షలో మాసోత్సవాల నిర్వహణకు సంబంహించి చేపట్టిన చర్యలను ఆయా విభాగాల వారిగా కార్యనిర్వహణాధికారి సమీక్షించారు. ఇంకనూ చేపట్టవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ముఖ్యంగా అధికారులందరు కూడా భక్తులకు వసతి, సౌకర్యవంతమైనదర్శనం ఏర్పాట్లు, అన్నప్రసాద వితరణ, పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.అధికారులు, సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రతీ భక్తుడిని కూడా అతిథిగా భావించాలన్నారు. ఈ విషయమై స్వచ్ఛందసేవలు నిర్వహిస్తున్న శివసేవకులలో కూడా తగిన అవగాహన కల్పించాలని ప్రజాసంబంధాల అధికారిని ఆదేశించారు.అన్ని విభాగాల అధికారులు కూడా మాసోత్సవాల ప్రారంభంలోగానే ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకోవాలన్నారు.క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు వసతి కల్పన పట్ల ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వసతి విభాగాన్ని ఆదేశించారు. శ్రావణమాసంలో భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తున్న కారణంగా అందుబాటులో ఉండే డార్మిటరీ వసతిపట్ల భక్తులకు అవగాహన కల్పించాలన్నారు. డార్మిటరీ వసతికి సంబంధించి మరిన్ని సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.శ్రావణమాసంలో అధికసంఖ్యలో భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని చెబుతూ పాతాళగంగలో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్దేశించిన స్నానఘట్టాలలో మాత్రమే భక్తులు నదీస్నానాలు ఆచరించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం వరదనీటి ప్రవాహం వలన నదీలోతు పెరుగుతోందని చెబుతూ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా భక్తులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై పాతాళగంగ స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన కంచెను దాటి వెళ్ళకుండా కంచెకు ఇటువైపునే భక్తులు స్నానాలాచరించే విధంగా చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని మరియు నీటిసరఫరా విభాగాన్ని ఆదేశించారు. ఇప్పటికే ఈ విషయమై పాతాళగంగలో సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాతాళగంగలో పారిశుద్ధ్యనిర్వహణ పట్ల మరియు శౌచాలయాల నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తరువాత దర్శనం ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్నవిధంగానే ప్రతీరోజు కూడా వేకువజామున గం. 3.00లకే ఆలయద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజలను జరిపించాలని ప్రధానార్చకులకు మరియు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారిని ఆదేశించారు. ఉభయదేవాలయాలలో మంగళహారతుల ప్రారంభం నుంచే అనగా వేకువజామున గం.4.30ల నుంచే భక్తులకు దర్శనాలు అనుమతించాలన్నారు. సాయంత్రం గం, 4.00లకు వరకు కూడా దర్శనాలు కొనసాగించాలన్నారు. తిరిగి సాయంకాలం ఆలయశుద్ధి తదితర కార్యక్రమాల అనంతరం గం. 5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు కూడా దర్శనాలను కొనసాగిస్తుండాలన్నారు. శ్రావణమాసోత్సవాలలో భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఉండాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. ఉదయం గం. 11.00ల నుంచే అన్నప్రసాదవితరణను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా సాయంత్రం అల్పాహారాన్ని అందజేయాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్యం నిర్వహణపట్ల తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నిచోట్ల ముఖ్యంగా ప్రధానరహదారులు, పార్కింగు ప్రదేశాలు మొదలైనచోట్ల చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగించే ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. క్యూలైన్లలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం మంచినీరు, అల్పాహారమును నిరంతరం అందజేస్తుండాలన్నారు. అవాంఛనీయసంఘటనలు జరగకుండా వుండేందుకు క్యూకాంప్లెక్సు, క్యూలైన్లు, ఆలయ ప్రాంగణం, దేవస్థానం వసతి భవనాలు మొదలైన అన్నిచోట్ల కూడా ఎలక్ట్రికల్ వైరింగు సరిగ్గా ఉండేవిధంగా తగు పర్యవేక్షణ చేస్తుండాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. అవసరమైనచోట్ల ఎలక్ట్రికల్ వైరింగునకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎప్పటిలాగానే శ్రావణమాసమంతా కూడా అఖండ శివనామభజనలు ఆనవాయితీ అనుసరించి నిర్వహించాలని ఆలయవిభాగాన్ని ఆదేశించారు. ధర్మప్రచారంలో భాగంగా శ్రావణమాసంలోని రెండవ మరియు నాల్గవ శుక్రవారాలలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను జరిపించాలన్నారు. ఈ వరలక్ష్మీ వ్రతాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనేలా తగు ప్రచారాన్ని కల్పించాలని శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమైన స్థానిక పోలీసుశాఖ సహకారాన్ని పొందాలని సూచించారు. నిత్యకళారాధనలో భాగంగా శ్రావణమాసంలో ప్రత్యేకంగా ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. భక్తి సాహిత్య కార్యక్రమములో భాగంగా ప్రముఖ కవి పండితులచేత అవధాన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అదేవిధంగా శ్రావణమాసంలో ప్రఖ్యాత ప్రవచకులచేత ఆధ్యాత్మిక ప్రవచనాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు.

## శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో

# తెలంగాణ మద్యం పట్టివేత

**ఒక వ్యక్తి అరెస్ట్ అతని వద్ద నుండి**

**70 తెలంగాణ క్వార్టర్ బాటిల్లు స్వాధీనం**



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) తెలంగాణ నుండి మోటార్ సైకిల్ పై అక్రమంగా మద్యం తీసుకుని వస్తున్నారని రాబడిన సమాచారం మేరకు శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు గారు మరియు వారి సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, శంకర్, అమర్నాథ్ రెడ్డి మొదలగు సిబ్బందితో శ్రీశైలం గ్రామంలోకి వస్తున్న వాహనాలను శ్రీశైలం దేవస్తానం టోల్ గేటు వద్ద తనిఖీ చేయగా ఒక వ్యక్తీ అక్రమంగా మద్యం కలిగి ఉండడం జరిగింది అతనిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి 70 తెలంగాణ మద్యం క్వార్టర్ బాటిల్ లను స్వాధీనంలోనికి తీసుకొని అతనిని రిమాండ్ కు పంపించడం జరిగింది. పట్టుబడిన ముద్దాయి వివరాలు ఆకుల వంశీకృష్ణ ఏ సన్నీ, వయస్సు 19 సం., శివుడు, నివాసం: కోత్తపేట, శ్రీశైలం గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా. స్వాధీనం చేసుకున్న తెలంగాణ అక్రమ మద్యం మరియు మోటార్ సైకిల్ వివరాలు తెలంగాణ రాష్ట్ర%శీ% కు చెందిన 70 డీకే డబుల్ కిక్ సూపర్వైజర్ విస్కీ బాటిల్ దమినార్ కంపెనీ కి చెందిన మోటార్ సైకిల్ సీజ్ చేశారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి**

**- శిక్షా సప్తాహ్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి**



ఓజిలి ( ప్రశ్న న్యూస్) విద్యార్థులకు సులభ రీతిలో పాఠాలు బోధించేందుకు, వారిలో శ్రద్ధాసక్తులుకల్పించేందుకుఅభ్యాసన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయనిదీని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతికత మెరుగు పడుతుందని విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి గొప్ప స్థానంలో నిలవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అటు తల్లిదండ్రులకు ఇటుఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీగడ్డంఅరుణారెడ్డివిద్యార్థిని ,విద్యార్థులకు తెలియజేశారు. సోమవారం బట్ల కనుపూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శిక్ష సప్తాహ్'కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థిని విద్యార్థులతో కూర్చుని వారితో భోజనం చేశారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమయ్యే నైపుణ్యాలను అలవరచుకోవాలని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు చిన్నతనం నుండి ఒక లక్షాన్ని ఏర్పాటు చేసుకొని,ఆ లక్ష్యసాధనకు అవసరమయ్యే విధంగా చదువుల్లో రాణించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిగది బోధనలో సమర్థవంతమైన బోధనాభ్యాసన సామాగ్రినీ వినియోగించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి వారిని బహుముఖ ప్రజ్ఞావంతులుగా తీర్చి దిద్దవచ్చును .ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో విద్యాభ్యాసం పట్ల, విద్య పట్ల ,విద్యా బోధన పట్ల నమ్మకాన్ని, ధైర్యాన్ని ,భరోసాను కల్పించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సగుటూరు కృష్ణయ్య, ఎస్ ప్రభాకర్ రావు, పారి చర్ల వెంకట రమణయ్య, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు ,పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- తెలుగు దేశం పార్టీ నాయకులు రవీంద్రారెడ్డి**

**- బట్ల కనుపూరు ప్రభుత్వ పాఠశాలలో శిక్షా సప్తాహ్ వేడుకలు**

ఓజిలి (ప్రశ్న న్యూస్) విద్యార్థిని ,విద్యార్థులు, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇటు గ్రామానికి, అటు మండలానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఓజిలి మండలం లోని బట్ల కనుపూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.వివిధ అంశాల్లో పట్టు సాధించడానికివిద్యార్థులకు ఎంతో ఉపయోగపడే 'శిక్ష సప్తాహ్' వేడుకలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు.శిక్షా సప్తాహ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కల్చరల్ డే ను ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కళలు సంస్కృతి అభివృద్ధి, సాంస్కృతిక వైవిధ్యం ప్రోత్సాహం, ప్రదర్శన, నృత్యాలు, పెయింటింగ్స్, వివిధ భాషల సంస్కృతిని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు.పాఠశాలకు విచ్చేసిన తెదేప నాయకుల రవీంద్ర రెడ్డికి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్వాగతం పలికారు. "శిక్ష సప్తహ్" కార్యక్రమాలలో భాగంగా "సామాజిక భాగస్వామ్య సందర్భంగా స్థానిక దినం " సందర్భంగా గున్నం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా నాయకులు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఆయా నమూనాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లిఅనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు రవీంద్రరెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు వివిధ అంశాలపై పట్టు సాధించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రవేశ పెట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా 'శిక్ష సప్తాహ్' కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా పునాది అభ్యసన, భాషపై నైపుణ్యం, వివిధ క్రీడల్లో పోటీలు, భిన్నత్వంలో ఏకత్వం, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజిటల్ విద్య, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, సామాజిక భాగస్వామ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కొని ఆడారు.నూతన విద్యా విధానాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని



ఆకాంక్షించారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించ వచ్చు నన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చద వాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సగుటూరు కృష్ణయ్య, ఎస్ ప్రభాకర్ రావు, పారి చర్ల వెంకటరమణయ్య, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు ,పాల్గొన్నారు.

# భార్యను చంపి భర్త ఆత్మహత్య



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) అనారోగ్యంతో బాధపడుతున్న భర్త. భార్యను చంపి ఆపై తను ఆత్మహత్య చేసుకున్నారు ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేనుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లో దూస రాజేశం, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పెద్దకొడుకు అత్తగారింటికి వెళ్ళగా గత రాత్రి భార్య లక్ష్మి (50)ని బెడ్ రూం లో బలమైన ఆయుధం తో మొహం పై కొట్టి చంపి భర్త రాజేశం (54) ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో భార్యను చంపి అనంతరం భర్త రాజేశం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపిన స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు లక్ష్మీ తలకు బలమైన గాయమైనట్లు గుర్తించారు. మృతులిద్దరికీ ఇద్దరు కొడుకులు ఒక బిడ్డ, పెద్ద కొడుకు వేణు, మౌనిక వివాహం కాగా బిటెక్ చదువుతున్న చిన్న కొడుకు వెంకటేష్ ఉన్నారు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో డయాలసిస్ చేయించుకుంటున్న రాజేశం.మా అమ్మను చంపి నాన్న ఉరివేసుకొని చనిపోయాడని కొడుకు వేణు తెలిపాడు.గత ఆరు నెలల నుండి ఉపాధి లేకపోవడంతో తరుచూ ఇంట్లో గొడవలు జరిగేవని తెలిపిన కాలనీవాసులు.



# ఘనంగా గంగమ్మ బోనాలు





మంచిర్యాల ( ప్రశ్న న్యూస్ ) మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం ముల్కల గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గంగమ్మ బోనాలు నిర్వహించారు డప్పు చప్పుల్లతో డీ.జే మోతలతో మహిళలు నెత్తిన బోనమెత్తి ఊరేగింపుగా గోదావరి నది తీరానికి చేరుకొని గంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్ద బోరె లింగయ్య, ధర్మాజీ అర్జయ్య, శెట్టిపెల్లి మల్లయ్య, బోరె అంజయ్య ,గారే తిరుపతి, భీమయ్య, రాజేందర్, వెంకటేష్, రమేష్, రాజలింగు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో

# 84% ఫోన్లు రికవరీతో రాష్టంలో మొదటి స్థానం

**సెల్ ఫోన్ పోయిందా సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ లో నమోదు చేయండి**

**దొంగలించబడిన,పడిపోయిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగింత**




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా పోలీస్ కార్యాలయంలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడవద్దని వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1200 ఫోన్లు గుర్తించి 1019(సుమారుగా వీటి విలువ కోటి రూపాయలు) ఫోన్లు సబంధిత బాధితులకు అందించి 84% తో రాష్టం లో మొదటి స్థానంలో జిల్లా నిలిచిందన్నారు. రాష్ట్రములో కమిషనరేట్స్ కాకుండా మిగితా మిగిలిన జిల్లాలతో పోల్చుకుంటే మన జిల్లాలో 1000 పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.పోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి %ఞఞఞ.ఎవఱతీ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింక్పై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి ఇదంతా పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 84% రికవరీ చేసి బాధితులకు అప్పగించడం లో కృషి చేసిన ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించి రివార్డులను అందజేశారు. పోయిన ఫోను మళ్లీ దొరకదు అనుకున్న ఫోను, పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని మున్సిపాలిటీ వ్యాపార సముదాయ గదులు వర్షానికి అధోగతి .







**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆదాయ వనరులుగా ఉన్న వ్యాపార సముదాయ గదులు ఎండ వస్తే చిట చిట వానస్తే పటపట . అనేక ఇబ్బందులతో వ్యాపారులు ఇటు ఎవరికి చెప్పుకోలేక కాలాన్ని వెన్నబుచ్చుతున్నారు .వారి యొక్క వ్యాపారము ఎలా నడుస్తుందనే మాటను విస్మరించి. నష్టాల్లో ఉన్నప్పటికీ ఏదో జీవన ఉపాధి కోసం బ్రతుకు జీవుడా అంటూ వెళ్లబుచ్చుతున్నారు. ఈ మునిసిపాలిటీకి ఆదాయ వనరులుగా ఉన్న గదుల సముదాయాలకు కిరాయిలు తీసుకుంటున్న వాటిని రిపేర్ చేసే నాధులే కరువైపోయారు. కమిషనర్, మున్సిపాలిటీ సిబ్బంది ఆదాయమే ధ్యేయంగా ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబించకుండా వ్యాపారులపై కొరడ జులిపిస్తున్నారు. ఈ వ్యాపార సముదాయ వ్యాపారులు ఏమి అమ్ముకుంటుంర్రో వాళ్లకి ఏమీ లాభం వస్తుందో పాపం తెలియదు గానీ మున్సిపాలిటీకి మాత్రం పనులు మాత్రం చెల్లించాలి మరి మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారో ఏందో వ్యాపారులకు అర్థం కావడం లేదు. ఇట్టి మునిసిపల్ కమిషనర్ వ్యాపారులకు ప్రయోజనం చేకూరుస్తున్నాడా వారిని అదో పాతాళానికి నెట్టుతున్నాడు. ఇది అర్థం చేసుకోవాలి మునిసిపాలిటీ పరిధిలోని వ్యాపారుల జనాభా ఎంత సముదాయాలు ఎన్ని గదుల సముదాయాలు వాళ్లకు అనుగుణంగా తీర్చిదిద్దే బాధ్యత పాలకవర్గానికి వర్గానికి లేదా? మున్సిపాలిటీ పాలకవర్గం ఏం చేస్తున్నారు? ఇది ఏందో ప్రజలకు అర్థం కావడం లేదు? ప్రతిరోజు మున్సిపల్ కమిషనర్ వ్యాపారుల పైన నానా రకాలుగా మీ సరిహద్దులను దాటి ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యాపారులను వారిస్తున్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన గదుల సముదాయాలు రాఘవులు కాలములో ఈ షెటర్లు నిర్మితమైనవి ఇట్టి షటర్ల పైన ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేలం పాటలు పాడి గదుల సముదాయాన్ని బినామీ పేర్లతోటి దళారి వ్యవస్థను సృష్టిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది ఇకనుండి అయినా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లయితే తగిన గుణపాఠం ప్రజలు చెప్తారు ఇట్టి విషయాల పైన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ మంత్రి . మరి మంత్రి నియోజక వర్గం శ్రీధర్ బాబుకు ఈ విషయాలు తెలియదా? మరి దీనిపైన మంత్రి చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# అసెంబ్లీకి వెళ్లి పోరాడడం మీకు చేతకాదు

# మీకు మీడియా పాయింటే ఎక్కువ

**- ఎక్స్ వేదికగా వైసీపీ వర్సెస్ వైఎస్ షర్మిల**

**- వైసీపీ, వైఎస్ జగన్ మీద షర్మిల మరో ట్వీట్**

**- అసెంబ్లీకి వచ్చి పోరాడటం మీకు చేతకాదంటూ ఎద్దేవా**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో అన్నాచెల్లెలి మధ్య వార్ రోజురోజుకూ ముదురుతోంది. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల, వైసీపీల మధ్య ట్వీట్ల యుద్ధం కొనసాగుతోంది. ఎమ్మెల్యే అంటే మెంబర్ ఆఫ్ లెజిస్టేటివ్ అసెంబ్లీ అని మెంబర్ ఆఫ్ మీడియా అసెంబ్లీ కాదంటూ ఆదివారం వైసీపీని విమర్శించారు వైఎస్ షర్మిల. వైఎస్ జగన్కు, వైసీపీకి అసెంబ్లీకి వెళ్లేంత ధైర్యం లేదని పిరికితనమని, అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ కూడా చేశారు. అయితే దీనికి వైసీపీ కూడా అదే రేంజులో రియాక్టయ్యింది. తెలంగాణ నుంచి పారిపోయి ఏపీకి వచ్చింది మీది పిరికితనమా మాదా అంటూ కౌంటర్ ఇచ్చింది. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదవుతున్నారని., ఆయనకు కొమ్ముకాస్తున్నారని, ప్రతిపక్షాన్ని ప్రతిపక్షమే ప్రశ్నిస్తుందా అంటూ వైఎస్ షర్మిలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం మరోసారి వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా అంటూ ప్రశ్నించారు. మీ మూర?త్వానికి, మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలని అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే అంటూ ఎద్దేవా చేశారు. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందని అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నారంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. "సోషల్ మీడియాలో నన్ను కించపర్చేంత ద్వేషం మీకు ఉంది. కానీ మాకు ద్వేషం లేదు. తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా లేక ప్రతిపక్షమా అనేది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం!" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాలను కూల్చే నేనే వచ్చి ధర్నా చేస్తానని చెప్పానన్న షర్మిల.. వైసీపీ హయాంలో ఎన్టీఆర్ విగ్రహాలను కూల్చకపోయి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే వైఎస్ఆర్కు అవమానం జరిగి ఉండేది కాదని అన్నారు. వైఎస్సార్సీపీ నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎప్పుడో వెళ్లగొట్టారన్న షర్మిల ఇప్పుడు వై అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారని ట్వీట్ చేశారు. వైసీపీలో వైఎస్ఆర్ను, విజయమ్మను అవమానించినవారే పెద్దోళ్లంటూ విమర్శించారు, మరోవైపు వైఎస్ఆర్లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదని మీకు మీడియా పాయింటే ఎక్కువ అంటూ వైసీపీపై షర్మిల సెటైర్లు వేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువుణువునా పిరికితనం పెట్టుకుని బీజేపీతో సంబంధం పెట్టుకున్నారని షర్మిల ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను, వైఎస్సార్ వ్యతిరేకించిన బీజేపీకి తాకట్టుపెట్టారని మీ అహంకారమే మీ పతనానికి కారణమంటూ వైఎస్ షర్మిల సుధీర్ఘమైన ట్వీట్ చేశారు.

**- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీని ప్రశ్నించలేరా చంద్రబాబు, పవన్..**

మరో ట్వీట్లో మూడు వారాలుగా వర్షాలతో ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం నష్ట నివారణ చర్యలపై దృష్టిసారించకుండా పునరావాస కేంద్రాలంటూ చోద్యం చూస్తుందని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ లను వైఎస్ షర్మిల దుయ్యబట్టారు. బిహార్ రాష్ట్రానికి ఇచ్చిన వరద సాయం, ఏపీకి కేంద్రం ఎందుకు ఇవ్వదంటూ ప్రశ్నించడం లేదని ఆరోపించారు. మీకింకా నీతి అయోగ్ సమావేశాలు కాలేదా, కోనసీమ మునిగిపోతుంటే ప్రజలను ఇంకెప్పుడు పట్టించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటిలో చిక్కుకున్న బాధితులకు మీరు చేస్తున్న సాయంపై స్పష్టత ఏదని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్లను ఎక్స్లో ట్యాగ్ చేసి ప్రశ్నించారు. రెండు లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగి దాదాపు రూ. 800 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఆమె పేర్కొన్నారు. 25 మంది ఎంపీలూ బీజేపీకే మద్దతిస్తున్నప్పుడు ఏపీపై ఎందుకింత నిర్లక్ష్య ధోరణితో ఉన్నారు, రాష్ట్రాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని అడిగే ధైర్యం చేయరా అని షర్మిల కోరారు. "నేటికీ దాదాపు మూడు వారాలు, అటు ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, మరిన్ని కోస్తా ప్రాంతాల్లో పంటలు, పల్లెలు నీటమునిగి. రైతుల అర్తనాధాలు చూస్తే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇప్పటికీ మీ నీతి ఆయోగ్ మీటింగ్ ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రిగారు, రైతులు, ప్రజలూ అలకల్లోలంలో కొట్టుకుపోతున్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు మళ్లీ తాజాగా కోనసీమ వరదనీటిలో చిక్కుకుంది. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏది? బీహార్ రాష్ట్రానికి వరద సహాయం కింద వేల కోట్ల రూపాయలు బీజేపీ సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు. ఏపీ పట్ల ఎందుకు కేంద్రానికి ఇంత నిర్లక్ష్య ధోరణి? ఏపీకి చెందిన 25 ఎంపీలు బీజేపీకి మద్దతు ఇస్తున్నారు కదా..? మరి ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? ఇప్పటికీ ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా లేదా? నష్టపరిహారం మీద ఇంకా స్పష్టత లేదు? ఇవన్నీ వదిలేసి, పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజల్ని తీవ్రంగా కలచివేస్తోంది. రెండు లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15000 రూపాయలు ఖర్చుపెట్టాడు. అంతేకాకుండా ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం కలిపి సుమారు రూ.800 కోట్లు(అంచనా). మరి ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది సర్కారే కాదా? మెడ లోతు నీళ్లలో మునిగి మేము కాంగ్రెస్ నాయకులం రైతన్న కష్టాన్ని మీకు వివరించాము. మా నిబద్ధతలో మీకు పావు వంతు ఉన్నా మీ సర్కారు ఈ నిర్లక్ష్యం చూపదు. కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి, రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలి' అని షర్మిల సూచించారు.

## చెంగల్వరాయ స్వామికి విశేష పూజలు

**కాళహస్తి** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉన్న శ్రీ వళ్ళీ దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ వళ్ళీ దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలు సమర్పించారు.అనంతరం శ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శేషవాహనం పై అధిరోహించారు. మంగళ వాయిద్యాల నడుమ....హరోం... హర....హరోం...హర నామస్మరణ మధ్య శ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు.

## కాళహస్తిలో ఘనంగా

## ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

**కాళహస్తి** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఘనంగా ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు జరుగు తున్నాయి.శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారిని పలు రకాల పుష్పాలతో స్వర్ణాభరణాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ హరోం హర నామస్మరణ మధ్య శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి ఇంద్ర విమాన వాహన సేవ కార్యక్రమాన్ని కనులు పండుగ నిర్వహించారు.అదిక సంఖ్యలో భక్తులు పాల్గోని దర్శించుకున్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత



**కాకినాడ** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణ పరిధి పద్మనాభ కాలనీలో గల ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చిన రాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, మున్సిపల్ చైర్ పర్సన్ బొద్దు తులసి మంగతాయారు, ఎంపీపీ పెంకే సత్యవతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు ప్రాధాన్యతను కల్పిస్తూ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలను వైద్య కళాశాలలో పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు కృషి చేయడం జరుగుతుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా తమ ప్రగతి సాధించాలని పేర్కొన్నారు. పెద్దాపురం ఎంఈఓ ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నకాద్రిపల్లె గ్రామం జడ్పీ హైస్కూల్లో .

## వి ఆర్ .లక్ష్మీరెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు,, శిక్ష సప్తహ్,, కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ కో- కన్వీనర్, మరియు గ్రామ పెద్దలు విఆర్ .లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి ఆర్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే టిడిపి ప్రభుత్వ యొక్క లక్ష్యమని విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి, ఇంకా తదితర ఉపాధ్యాయులు కలిసి గ్రామం పెద్దలు విఆర్. లక్ష్మీరెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ .లక్ష్మీరెడ్డి, వెంకట మల్లారెడ్డి, రామిరెడ్డి, పెద్దిరెడ్డి, గ్రామ సర్పంచ్ శివశంకర్, ఓబులేసు, రామలక్ష్మన్న, నాగప్ప, ఎంపీటీసీ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫోన్లు రికవరీతో

## రాష్ట్రంలో మొదటి స్థానం

**- ఎస్పీ అఖిల్ మహాజన్**




**రాజన్న సిరిసిల్ల** గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగింత. 20-ఏప్రిల్-2023 నుండి జిల్లాలో 1200 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి 1019 ఫోన్లు సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.సెల్ ఫోన్ పోయిందా...సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయండి..జిల్లా పోలీస్ కార్యాలయంలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడవద్దని. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1200 ఫోన్లు గుర్తించి 1019 సుమారుగా వీటి విలువ కోటి రూపాయలు. ఫోన్లు సబంధిత బాధితులకు అందించి 84% తో రాష్టం లో మొదటి స్థానంలో జిల్లా నిలిచిందన్నారు.రాష్ట్రములో కమిషనరేట్స్ కాకుండా మిగితా మిగిలిన జిల్లాలతో పోల్చుకుంటే మన జిల్లాలో 1000 పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.పోన్ దొరికిన బాధితులు మి బంధువులలో, మి గ్రామాలలో మి స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి.కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మిసేవ కేంద్రానికి వెళ్లి లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్. స్టోలెన్ అనే లింక్పై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి ఇదంతా పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చన్నారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 84% రికవరీ చేసి బాధితులకు అప్పగించడం లో కృషి చేసిన ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించి రివార్డు లను అందజేశారు.పోయిన ఫోను మళ్లీ దొరకదు అనుకున్న ఫోను, పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## వరద బాధితులకు కూటమి ప్రభుత్వం
# అండగా ఉంటుంది

**- వరద బాధితులకు సాయం కార్యక్రమంలో**
**తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** వరద లో ఇబ్బంది పడ్డ ప్రతి బాధితుడిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం లోని ఎర్ర కాలవ వరద ముంపు లో నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయ కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం తక్షణసాయంగా ప్రతి ఒక్కరికి 3000, బియ్యం నిత్యవసర సరుకులు అందిస్తున్నామని త్వరలోనే రైతులందరికీ తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవాల్సిన తక్షణ కర్తవ్యం కూటమి ప్రభుత్వంపై ఉందని ఇటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు అభిప్రాయపడుతున్నారన్నారు. రైతులందరికీ త్వరలో పంట నష్టం అందించాలా.. లేక విత్తనాలు అందించాలనే దానిపై అధికారులతో కసరతో చేసి వారికి సాయం అందిస్తామన్నారు. కూటమి నాయకులు కూడా వరద బాధితులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇప్పటికే ఎర్రకాలు ముంపు ప్రాంతాల్లో కూటమి నాయకులు భోజనాలు, నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిపక్ష నేత కొట్టు సత్యనారాయణ వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చి కనీస సాయం అందించకపోగా కూటమి ప్రభుత్వంపై విమర్శలకు దిగడం దారుణమన్నారు.
కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వచ్చి నీచ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. ప్రకృతి వైపరీత్యాలు అనేవి సహజంగానే ఉంటాయని వారిని బాధితులను ఆదుకోవాలి తప్ప రాజకీయాలు చేయడం హేయమన్నారు. ఈ తక్షణ సాయం పంపిణీ మండలంలోని జగన్నాథపురం, మారంపల్లి, ఆరుళ్ళ, నందమూరు గ్రామాల్లో బాధితులకు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ, మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో జర్మనీ దేశస్తులు



**శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం పరదేశీయులు సందడి చేశారు సంప్రదాయ దుస్తులతో జర్మనీకి చెందిన పదిమంది ముక్కంటీశుని దర్శనం కోసం తరలివచ్చారు ఆలయంలో వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, స్వామి, అమ్మ వార్ల, తో పాటు శని భగవాను ని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు ఇక్కడ ఆలయ శిల్పకళా సౌందర్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు పురాతన కాలంలో నిర్మించిన గోపురాలు ఆలయంలో స్తంభాలపై చెక్కిన శిల్ప కళలను చూసి ఆత్మానందాన్ని పొందారు వారి స్నేహితులు చెప్పడంతో ఇక్కడి ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చినట్లు వివరించారు

# తుఫాన్ సమయంలో సహాయక చర్యలు అభినందనీయం

**- మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో**
**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం** గత 15 రోజులుగా తాడేపల్లిగూడెంలో తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పట్టణ ప్రజలు ఇబ్బంది పడకుండా మున్సిపల్ అధికారులు చేసిన సహాయక చర్యలు అభినందనీయమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులంతా సమిష్టి కృషితో ముంపు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలతో ప్రజలు ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ఇదే మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రజలకు అధికారులు అండగా నిలిచి ఏ పని మీద వచ్చిన వారిని నవ్వుతూ ఇంటికి పంపించేలా ఉండాలన్నారు. గతంలో తాను మున్సిపల్ చైర్మన్గా పనిచేస్తున్న సమయంలో చేసిన అధికారులను ఇప్పటికీ తాను గుర్తుపెట్టుకున్నానని అదే మాదిరిగా ప్రస్తుత అధికారులంతా వారు బదిలీపై ప్రాంతం వెళ్లిన ఇక్కడి ప్రజలు గుర్తించుకునేలా పాలన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పులులను వేటాడితే తాట తీస్తాం

## - పవన్ కళ్యాణ్ వార్నింగ్





అమరావతి (ప్రశ్న న్యూస్) మానవాళి మనుగడ, సర్వజీవుల సుఖజీవనానికి ప్రకృతి వనరులను రక్షించుకోవాలన్నది పెద్దల మాట. భారతీయ వేదాలు, పురాణాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. వృక్షాలను దేవతలుగా పూజించి.. ఆదరించే సాంప్రదాయం మనది. అలాగే అడవిలోని వన్యప్రాణులను కూడా కాపాడుకోవాలి. అడవిలో ఉండే పులులను కాపాడితే అవే అడవులను కాపాడుతాయి. తద్వారా పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం అవుతుందని ఏపీ డిప్యూటీ సీఎం, పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలోని టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్లోబల్ టైగర్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ టైగర్ డే పోస్టర్ విడుదల చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఏర్పాటు చేసిన టైగర్స్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య, అభయారణ్యంలో తీసుకోవలసిన భద్రత చర్యలపై పవన్ సమీక్షించారు.

### - అడవులు సంస్కృతితో భాగం

ఈ సందర్భంగా మంత్రి పవన్ మాట్లాడుతూ "భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుధైక కుటుంబంలోకే వస్తుంది. అడవులు మన సంస్కృతిలో భాగం. అక్కడుండే ప్రాణులు కూడా మనకు ఎంతో అవసరం. వాటి సంరక్షణ బాధ్యతలు మనమే చేపట్టాలి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ20 సమయంలో వసుధైక కుటుంబం గురించి మాట్లాడుతూ ప్రకృతిలో భాగమైన చెట్లు, జంతుజాలం, క్రిమికీటకాలు అన్నీ వసుధైక కుటుంబంలో భాగమే అన్నారు. వాటిని కూడా మనం కాపాడుకోవాలన్నారు. అటవీశాఖా మంత్రిగా రాష్ట్రంలోని అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాను. అధికారులు సైతం ఇదే లక్ష్యంతో పని చేయాలి. అరణ్యాల్లో బతికే వన్యప్రాణులు, వాటి రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. అక్రమంగా పులుల్ని వేటాడే వారిపైనా, స్మగ్లింగ్ కి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

### - నా ఇల్లే చిన్న పాటి అడవి

వన్య ప్రాణి పరిరక్షణ చట్టం, అటవీ పరిరక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వసుధైక కుటుంబం అంటే మనుషులతోపాటు పశుపక్షాదులు, చెట్లు, జంతువులు కూడా ఉండాలి. నేను రాజకీయ నాయకుడి కంటే ముందు ప్రకృతి సంరక్షకుడిని. నా ఫాం హౌస్ లో నేను ఎటువంటి క్రిమి సంహారక మందులు వాడకుండా సహజంగా పెరిగే మొక్కలు, చెట్లు, కీటకాలు పెరిగేలా చర్యలు తీసుకున్నాను. హైదరాబాద్ లో నేను ఉండే 1400 చదరపు గజాల ఇంటి ఆవరణలోనూ సహజంగా పెరిగే ఏర్పాటు చేస్తే చిన్నపాటి అడవిలా తయారైంది.

### - నల్లమల శివ, చిగుళ్ల మల్లికార్జున్ ల మాటలు కదిలించాయి

నల్లమల అడవుల్లో చెంచులు పులులు వారి సంస్కృతిలో అంతర్భాగం అని పేర్కొంటారు. కొన్నేళ్ల కింద.. నల్లమల ప్రాంతానికి చెందిన చెంచు జాతికి చెందిన 16 ఏళ్ల శివ అనే కుర్రాడు హైదరాబాద్ లో మా ఆఫీస్ దగ్గరకి వచ్చాడు. అతనితో మాట్లాడినప్పుడు పర్యావరణ పరిరక్షణ మీద చెంచులకి ఉన్న నిబద్ధత అర్థమైంది. అతను నా దగ్గరకు వచ్చిన పని నల్లమలలో యురేనియం మైనింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే జరిగితే అడవులు పోతాయి. పులులు చచ్చిపోతాయి. నల్లమల విధ్వంసానికి గురవుతుంది.

ఎవరికి చెప్పుకోవాలో.. నా మాట ఎవరు వింటారో తెలియక మీ దగ్గరకు వచ్చాను. ఏదైనా చేయండి అన్నారు. అప్పుడే కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావుకి చెప్పి నల్లమలలో యురేనియం అన్వేషణపై అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాము. ఆ సమావేశంలో చిగుళ్ల మల్లికార్జున్ అనే చెంచుల ప్రతినిధి మాట్లాడిన మాటలు నన్ను కదిలించాయి. 'నల్లమలలో ఉన్న చెట్లు, జంతువులు, వాగులు అన్నింటినీ మేము దేవతలుగా కొలుస్తాం. పెద్ద పులి అంటే పెద్దమ్మ దేవర, ఎలుగుబంటిని లింగమయ్యగా చూస్తాం. అడవి పందిని గూబల మస్సి, గారెల మస్సి, బంగారు మైసమ్మ అని పిలుచుకుంటాం. రేసు కుక్క మల్లికార్జునుడి భార్య మా బవరమ్మగా కొలుస్తాము. తేనెలో ఉండే తెల్లగడ్డను మల్లమ్మ అంటాం' అని అక్కడ తమ ఆచార వ్యవహారాలను, జీవితాన్ని గురించి వివరించారు.

### - పని చేసిన అధికారులకు గుర్తింపు

అంతర్జాతీయ పులుల దినోత్సవం రోజు అధికారులకు మాటిస్తున్నాను. ఇక్కడ ఎంతో నిబద్ధత కలిగిన అధికారులు ఉన్నారు. అద్భుతంగా పని చేసిన కొంత మంది అధికారులకు గుర్తింపు రాలేదన్న విషయం నాకు తెలిసింది. గుర్తింపు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. మీరు చేసిన పని పది మందికి తెలిస్తే అది భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుంది. అవసరం అయితే అధికారులు చెప్పిన విధంగా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం విధానంలో జూ పార్కులు అభివృద్ధి చేద్దాం. ముఖ్యమంత్రితో మాట్లాడి అటవీ శాఖకు బడ్జెట్ పెంచే విధంగా, ఉద్యోగుల కొరత భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

### - శ్రీశైలం నుంచి శేషాచలం వరకూ అటవీ కారిడార్

పెద్ద పులుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటాం. నల్లమల, శ్రీశైలం నుంచి శేషాచలం వరకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తాము. టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్న పులుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుందాం. అటవీ ప్రాంతాల్లో స్థానికులకు జంతుజాలం ఆవశ్యకతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి.

అదే విధంగా శ్రీశైలం క్షేత్ర పరిసరాల్లోని అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం పెరుగుతోందని అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. పర్యావరణహితమైన ఆధ్యాత్మిక యాత్రలు చేసేలా భక్తులకు అవగాహన కల్పించాలి" అని అధికారుత సమావేశంలో పవన్ కళ్యాణ్ అన్నారు.

# ఏపీ అకడెమిక్ క్యాలెండర్ విడుదల

**- రాజకీయాలకు అతీతంగా అకడమిక్ క్యాలెండర్ తీసుకువచ్చామని వెల్లడి**
**- నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన చేసినట్టు స్పష్టీకరణ**
**- ఆగస్టులో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం**
**- కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం నాడు విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించినట్టు లోకేశ్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. టీచర్లు, విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపిక (ట్రైనింగ్ మాన్యువల్) లో సైతం మంత్రి సందేశం, ఫోటోలు, పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల పదవీకాలం జులైతో పూర్తయినందున ఆగస్టులో మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని లోకేశ్ సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్ల నిర్వహణ మెరుగుపర్చాలని, ఇందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సీబీఎస్ఈ స్కూళ్ల పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేశ్ త్వరలో తదుపరి రూట్ మ్యాప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# అందరికీ ఆరోగ్యం నా లక్ష్యం

**- డాక్టర్ బసవరాజ్**
**- ఆక్యుప్రెషర్ చికిత్సతో అద్భుతాలు**
**- సింగిల్ పాయింట్ తో మొండి రోగాలకు చెక్**
**- ప్రతి ఇంటిలో ఒకరు నేర్చుకుంటే ఇంటిలో అనారోగ్య సమస్యలు ఉండవు**




భారతదేశ ఎన్నో వైద్య విధానాలకు నిలయం. మనదేశంలో ప్రాచీన వైద్య విధానాలు చాలా ఉన్నాయి గతంలో శాస్త్రీయపరంగా ఎన్నో వైద్య విధానాలను మన ఋషులు, మునులు, యోగులు అందించారు. దానితో వాళ్లు రోగరహితంగా వందల సంవత్సరాలు బతికిన సంవత్సరాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆధునిక విధానమంటూ మనమే మన జీవితాలను నాశనం చేసుకుంటున్నాము. అనారోగ్యాల పాలవుతున్నాం ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు మనం తినే ఆహారాలు జీవన విధానం ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాల ఉపయోగం తో మన చుట్టూ రోగాలు అలముకున్నాయి. ఒకప్పుడు ఇంట్లో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండేవారు అప్పట్లో మెడికల్ షాపులు లేవు హాస్పిటల్స్ లేవు అంటే వాళ్ళ ఆహార జీవన విధానమే వాళ్లకు ఆరోగ్యాన్ని తెచ్చిపెట్టింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి రాను రాను రాజు గుర్రం గాడిది అయ్యింది అన్న చంద సంగా ఇంకా ఆధునిక పద్ధతితో మన ఆరోగ్యాలను పెంచుకోవలసిన మానవులు డబ్బు వ్యామోహంతో ఒక మాఫియాలను ఏర్పాటు చేసుకొని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దానితో ప్రతి కుటుంబంలో ప్రతిరోజు మందులు వాడని మనుషులు లేకుండా పోతున్నారు ఇక చీటికిమాటికి శాస్త్ర చికిత్సలు చేస్తున్నారు. కానీ ఇప్పుడు కూడా ట్రెడిషన్ ఎనర్జీ మెడిసిన్ అంటూ బెంగళూరుకు చెందిన బసవ ఆక్యూ అకాడమీ వ్యవస్థాపకులు బసవరాజ్ తన సంకల్పంతో ప్రతి ఇంటిలో ఓ వైద్యుడు ఓ హీలర్ ఉండాలన్న సంకల్పంతో ఆక్యు ప్రెషర్ చికిత్సను ఆధునికరించి సింగిల్ పాయింట్ తో మొండి వ్యాధులకు చికిత్స చేసి ఎంతోమందికి ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కోర్స్ 2012లో ప్రారంభించి ఎంతోమందికి శిక్షణ ఇచ్చారు. సామాజిక ఆరోగ్యం అందరికీ అవసరమంటూ శిక్షణ ఇస్తున్నారు. దానితో భారతదేశం మొత్తం ప్రపంచంలోనే ఆరోగ్యవంతమైన దేశంగా చేయాలని పుట్టిన ఈ భారత గడ్డపై తన ప్రజలు ఆరోగ్యంగా జీవించాలన్న సంకల్పం తో బసవరాజ్ ఈ విద్యను తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా సంకల్పించారు. అందులో భాగంగా తన యూట్యూబ్, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ద్వారా చికిత్స విధానాలను తెలుపుతూ ఎంతోమందికి ఆరోగ్యాన్ని అందిస్తున్నారు. అందులో భాగంగా తాను ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ప్రతి వారానికి ఒకటి లేదా రెండు రోజులు ప్రత్యక్ష చికిత్స తరగతులను నిర్వహించడానికి పూనుకున్నారు. అదంతా ఎందుకు 20 సంవత్సరాల క్రితం మన ఇంట్లో ఎవరికో ఒకరికి మాత్రమే చిన్నపాటి అనారోగ్య సమస్య ఉండేది కానీ ఇప్పుడు ప్రతి ఇంటిలో టాబ్లెట్ లేనిదే ప్రజలు బ్రతకని పరిస్థితి నెలకొన్నది దీనికి కారణం మన ఆహార విధానాలు మనం తినే నాసిరకం ఆహార వస్తువులు పూర్తిగా మందులు చల్లిన హైబ్రిడ్ ఆహార పదార్థాలు తినడం వల్ల ఇలా రోగాల పాలవుతున్నాము. అయితే డాక్టర్ బసవరాజ్ వాళ్ళ ఇంట్లో దాదాపు 12 మంది పిల్లలు 12 సంవత్సరాలుగా ఇప్పటివరకు హాస్పటల్ కి వెళ్లి ఒక గోలి ఒక టానిక్ తీసుకున్న రోజులేదని దీనికంతటికి కారణం ఆహార నీయమ నిబంధనలో ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు జీవన విధానం అన్నారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాలలో కూడా ప్రతి ఇంటిలో ఆరోగ్యం ప్రతి ఒక్కరికి కావాలని తన రీసర్చ్ లో తెలుగులోకి వచ్చిన వాస్తవాలను ప్రజలకు అందించాలని కోరుతున్నారు.






**సంప్రదించవలసింది**
**డాక్టర్ వంశీకృష్ణ**
**ఫోన్ నెం: 9542702549**

# పేదలకు మూడు సెంట్ల స్థలం

8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం చెల్లింపులు చేయలని ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులకు చెల్లింపులు చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లే అవుట్లను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఇక జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణంపైనా చంద్రబాబు చర్చించారు. తక్కువ ధరలకే జర్నలిస్టులకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు.

### ఆగస్ట్ 2న ఏపీ మంత్రివర్గం భేటీ

మరోవైపు ఆగస్ట్ రెండో తేదీన ఏపీ మంత్రివర్గం భేటీ కానుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాకులో ఏపీ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను మంత్రివర్గం చర్చించనుంది. ఆగస్ట్ 15 నుంచి అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో పాటుగా. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. వంద అన్నా క్యాంటీన్ల ప్రారంభంతో పాటుగా ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉంది. అలాగే పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలకు కూడా ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# తెలంగాణ అసెంబ్లీలో "పవర్" ఫుల్ ఫైట్

చేశారు. ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని... కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారని వివరించారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని తెలిపారు. 53.46శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి సోనియాగాంధీని ఒప్పించారన్నారు.
జైపాల్ రెడ్డి కృషి, సోనియా చలవతోనే తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారన్నారు రేవంత్. ఆనాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయండని సభాపతికి రిక్వస్ట్ పెట్టారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే మార్షల్స్‌తో బయటకు పంపించారని వివరించారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారని అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ఏలుబడిలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని వివరించారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో బీఆర్ఎస్ తెలివి ప్రదర్శించిందన్నారు. గంపగుత్తగా బీహెచ్ఎల్ కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వీళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల ఫ్రాడ్ జరిగిందని విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు.2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని వివరించారు రేవంత్. అక్కడ 18శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని ఇక్కడ కూడా 18శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు 8వేల కోట్లు కుంభకోణం జరిగిందని తెలిపారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని అన్నారు. ఇండియా బుల్స్ నుంచి వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని... వీళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి దాపురించిందన్నారు.వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్ పై ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. కావాలన్నది వాళ్లే సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనంటూ ఎద్దేవా చేశారు. తిన్నింటి వాసాలులెక్కబెట్టే లక్షణాలు తమకు లేవన్నారు రేవంత్ రెడ్డి. ఆ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలని సూచించారు. సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామన్నారు. రూ.81వేల కోట్లు అప్పులకు కారణమైన వాళ్లు ఇప్పుడు నల్లగొండ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్ సంగతి తేలిపోయిందన్నారు రేవంత్. పవర్ ప్లాంట్ పేరుతో దోచుకున్నారని అన్నారు.

# కమలం.. మరో పద్మవ్యూహం

### బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

కేంద్ర బడ్జెట్‌లో మధ్య తరగతి వారిపై భారం మోపారని.. ఎన్డీయే ప్రభుత్వం అంబానీ, అదానీలకు మాత్రమే మేలు చేకూరేలా వ్యవహరిస్తోందని రాహుల్ మండిపడ్డారు. కేంద్ర విధానాలతో సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. 'రాజకీయ ఏకస్వామ్యం ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోంది. ట్యాక్స్ టెర్రరిజం ఆపేందుకు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టలేదు. ఇంటర్న్‌షిప్స్ వల్ల యువతకు ఒరిగిందేమీ లేదు. అగ్నివీరులను కేంద్రం మోసం చేస్తోంది. ఈ బడ్జెట్‌లో అగ్నివీర్‌ల పెన్షన్ కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. పంటలకు కనీస మద్దతు ధర కావాలని రైతులు కోరుతున్నా ఇప్పటికీ కేంద్రం స్పష్టత లేదు. రైతు సంఘాలతో మాట్లాడేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేపర్ లీకేజీతో యువత తీవ్రంగా నష్టపోయారు. పదేళ్లలో 70సార్లు ప్రశ్న పత్రాన్ని లీక్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిచ్చే పరిస్థితులు లేవు. విద్యపై కేవలం 2.5 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 'హల్వా' పోస్టర్ - తల బాదుకున్న నిర్మలమ్మ

ఈ క్రమంలో రాహుల్ గాంధీ 'హల్వా' వేడుక గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్న 'హల్వా' వేడుకకు సంబంధించిన పోస్టర్‌ను సభలో ప్రదర్శించారు. ఈ ఫోటోలో దళిత, ఆదివాసీ, ఓబీసీలకు చెందిన అధికారిని చూడలేదని అలాంటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఏం ప్రయోజనం చేకూరుస్తుందని మండిపడ్డారు. 20 మంది అధికారులు బడ్జెట్ సిద్ధం చేశారని చెప్పారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలకు సభలో ఉన్న నిర్మలమ్మ తల బాదుకున్నారు. సభలో పోస్టర్ ప్రదర్శించడంపై స్పీకర్ ఓంబిర్లా అభ్యంతరం తెలిపారు.

### సభలో గందరగోళం

రాహుల్ వ్యాఖ్యలపై సభలో తీవ్ర దుమారం రేగింది. అధికార బీజేపీ నేతలు ఆయన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు పారిశ్రామికవేత్తలు దేశంలోని మౌలిక సదుపాయాలను నియంత్రిస్తున్నారని వారి పేర్లను సభలో ప్రస్తావించడంపై స్పీకర్ ఓంబిర్లా అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడీ వాదన సాగింది. రాహుల్ గాంధీకి సభా నియమాలు తెలియవంటూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు.

# రూపు మారనున్న పట్టాదారు పాసు పుస్తకాలు

ప్రజలకు మేలు చేసేలా ఏపీలో ఆ చట్టాన్ని రూపొందిస్తామన్నారు. మరోవైపు రీ సర్వే పేరుతో భూముల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసిందని మంత్రి ఆరోపించారు. సరిహద్దు రాళ్లపై వైఎస్ జగన్ బొమ్మల కోసం ఏకంగా రూ.650 కోట్లు ఖర్చుచేశారని ఆరోపించారు. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం బొమ్మలు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుందన్న మంత్రి వాటిని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఇక జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని చంద్రబాబు ఆదేశించారని.. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, సిసిఎల్ఎను ఆయా జిల్లాల్లో పర్యటించాలని చెప్పారన్నారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

# అసెంబ్లీలో కోమటిరెడ్డి వర్సెస్ జగదీష్ రెడ్డి సవాల్

గమనార్హం.జగదీష్ రెడ్డి పెద్ద దొంగ అంటూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటు ఆరోపణలు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో తన దగ్గర 10 వేలు, 20 వేలు తీసుకునేవాడని అలాంటిది ఈరోజు కోట్లకు పడగలెత్తాడంటూ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంషాబాద్ దగ్గర 80 ఎకరాలు అక్రమంగా సంపాదించారని త్వరలోనే దానికి సంబంధించిన వివరాలు బయటపెడతానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. జగదీష్ రెడ్డిపై మర్డర్ కేసులున్నాయంటూ అసెంబ్లీలో తాను చేసిన ఆరోణపలు నిజమేనంటూ మంత్రి చెప్పుకొచ్చారు.అసెంబ్లీలో చర్చ సమయంలో ఇద్దరి మధ్యా హాట్ హాట్‌గా విమర్శలు జరిగిన నేపథ్యంలో జగదీష్ రెడ్డిపై మర్డర్ కేసులు ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు.

నల్గొండలో జగదీష్ రెడ్డికి క్రిమినల్ రికార్డు ఉందని ఓ మర్డర్ కేసులో 16 ఏళ్ల పాటు కోర్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారంటూ కామెంట్ చేశారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించిన జగదీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తనపై చేసిన ఆరోపణలపై సవాల్‌కు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మొత్తం 3 కేసుల్లో కోర్టులు విచారణ చేపట్టి తనను నిర్దోషిగా తేల్చాయని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలను తక్షణమే రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను జగదీశ్ రెడ్డి కోరారు. ఒకవేళ క్రిమినల్ రికార్టును చూపిస్తే ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నిజంగా కేసీఆర్ సత్య హరిశ్చంద్రుడే అని సంచులు మోసిన చంద్రుడు మాత్రం కాదంటూ పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు జగదీష్ రెడ్డి. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలకు కోమటిరెడ్డి స్పందిస్తూ జగదీశ్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. నిరూపించలేకపోతే తాను కూడా మంత్రి పదవికి రాజీనామా చేస్తా అని సంచలన ప్రకటన చేశారు. అసలు జగదీశ్ రెడ్డి గురించి మాట్లాడితే తమ గౌరవం పోతుందంటూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

# పరవళ్లు తొక్కుతున్న కృష్ణా

పోటెత్తుతుండడంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం పెరుగుతోంది. దీంతో జలవనరుల అధికారులు శ్రీశైలం రిజర్వాయర్ గేట్లను సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు తెరిచారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీల నిల్వ ఉంది. ప్రస్తుతం శ్రీశైలానికి 4,69,536 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వరద వచ్చి చేరుతోంది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 3,29,058 క్యూసెక్కుల వరద వస్తోంది. సుంకేసుల నుంచి శ్రీశైలానికి 1,40,478 క్యూసెక్కుల వరద వస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. దీంతో శ్రీశైలం రిజర్వాయర్ డ్యాం గేట్ల నుంచి 78,056 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు, ఏపీకి చెందిన కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 23,141 క్యూసెక్కులను, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇంకా శ్రీశైలం వెనుక జలాల నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 18 వేల క్యూసెక్కులను, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ఒప్పుకున్నట్టు భ్రమింప జేశారని' రేవంత్ పై హరీష్ రావు మండిపడ్డారు

- పదవులు వదులుకున్నాం

ఆంధ్రకు నీళ్లు ఇచ్చేందుకు పులిచింతల ప్రాజెక్టు కట్టించారు. 5 జులై 2005 నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం మంత్రి పదవులు వదులుకున్నాం. 17 జులైన రాజీనామాలు ఆమోదించారు. 19.12.2005 నాడు పోతిరెడ్డిపాడు జీవో ఇచ్చారు. ప్రతి సెషన్ లో సీఎం ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. పదవుల కోసం పెదవులు ఎవరు మూసుకున్నారో ప్రజలకు తెలుసు. పోతిరెడ్డి పాడు పై వైఎస్ హాయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మా పై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డి పాడు పై జీఓ రాకముందే మేము వై ఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాం. మేం రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణమన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

### అంతా నవ్వుతున్నారు

తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశామన్నారు. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదంటూ విమర్శించారు. రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జారిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందన్నారు. కేసీఆర్ లాగా రాజీనామా లు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా ?. కేసీఆర్ దీక్ష తోనే తెలంగాణ ప్రకటన వచ్చిందన్నారు. 14 యేండ్ల తెలంగాణ ఉద్యమం లో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ చంద్రబాబు తోనే ఉండేవారని ఎద్దేవా చేశారు. రేవంత్ తెలంగాణ ఉద్యమ కారుల పై దాడికి రైఫిల్ తో బయలు దేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్ ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదేనని హరీష్ అన్నారు.

### ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తమన్నారు

ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ నేతలు ఉచితంగా చేస్తామని హైకోర్టులో అఫిడవిట్ వేశారు. మంత్రివర్గంలో మాత్రం క్రమబద్దీకరణకు డబ్బులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కోర్టులో కేసు ఉపసంహరించుకుంటామని అంటున్నారు. నేను ఉద్యమకారుడిని అని చెప్పుకునే యత్నం సీఎం రేవంత్ చేస్తున్నారు. ఆనాడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రాజీనామా చేయలేదు. సోనియాని బలి దేవత అనలేదా? ఉద్యమకారులపై తుపాకీ పెట్టలేదా? అప్పుడు నిన్ను రైఫైల్ రెడ్డి అనలేదా? ఒక్కరోజు తెలంగాణ కోసం మాట్లాడలేదు. బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ లో గొంతు పెంచుకుంటే అబద్ధాలు నిజాలు అవుతాయా? 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదు. కాంగ్రెస్ పని అయిపోయిందా? వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఓడింది. రెండు సార్లు మా చేతిలో ఓడిపోయారు. మీ పని అయిపోయిందా? 28 పార్టీల పొత్తుతో 99 సీట్లు మీకు వచ్చాయి. 1984 తర్వాత కాంగ్రెస్.. సొంతంగా అధికారంలోకి రాలేదు" అని చిట్ చాట్ లో హరీశ్ రావు అన్నారు.

### సోనియాను బలిదేవత అనలేదా.?

ఎల్ఆర్ఎస్‌పై ఉచితంగా చేస్తామని కాంగ్రెస్ నేతలు హైకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. క్యాబినెట్ లో మాత్రం క్రమబద్ధీకరణకు డబ్బులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకుంటామని చెబుతున్నారు. నేను ఉద్యమకారుడినని చెప్పుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రాజీనామా చేయలేదు. సోనియాను బలి దేవత అనలేదా ? కార్యకర్తలపై తుపాకీ పెట్టలేదా? అప్పుడు మీమ్మల్ని రైఫిల్ రెడ్డి అని పిలవలేదా? తెలంగాణ కోసం ఒక్కరోజు కూడా మాట్లాడలేదు. బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపిన అనంతరం రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీలో గొంతు చించుకుంటే అబద్ధాలు నిజమవుతాయా? 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. కాంగ్రెస్ పని అయిపోయిందా? కాంగ్రెస్ వరుసగా మూడోసారి ఓడిపోయింది. వారు మా చేతిలో రెండుసార్లు ఓడిపోయారు. మీ పని అయిందా? 28 పార్టీల కూటమితో మీకు 99 సీట్లు వచ్చాయి. 1984 తర్వాత కాంగ్రెస్ సొంతంగా అధికారంలోకి రాలేదు" అని హరీశ్ రావు చిట్ చాట్ లో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో పోలీస్ స్టేషనులకు మామూళ్లు వెళ్తున్నాయి

నిలబడతానని ఎవరు వస్తారో రండి అంటూ సవాల్ విసిరారు. లా అండ్ అర్డర్ సమస్య వస్తే మాత్రం తాను బాధ్యుడిని కాదంటూ హెచ్చరిక చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. "కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్‌ను ఖరాబ్ చేస్తుంది. ఇంటి ముందు ఉన్న జనాలను కూడా పోలీస్ వాళ్లు లాఠీతో కొడుతున్నారు. కొందరైతే ఇళ్లల్లో దూరిమరి కొడుతున్నారు. అలా కొట్టడం సరి కాదు. అదే పోలీస్ వాళ్లు మన ఎమ్మెల్యేల పిల్లలను కొడితే సైలెంట్‌గా ఉంటామా.? నిరుపేదల పిల్లలను ఇష్టమొచ్చినట్టు కొడుతున్నారు. ఇక నుంచి వాళ్లు నా పిల్లలు. రేపటి నుంచి ఓల్డ్ సిటీ గల్లీల్లో రాత్రి పది గంటల తర్వాత నేనే ఉంటా. ఎవరు వస్తారో చూస్తా. ఏదైనా లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే నేను బాద్యుడిని కాదు. ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మేము గాంజా, మందు బంద్ చేయించమంటున్నాం. గరీబ్ పిల్లలను కొట్టొద్దు అంటున్నాం." అంటూ అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అక్బరుద్దీన్ ఒవైసీ హైదరాబాద్‌లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు. రోజురోజుకు నేరాలు పెరిగిపోతూనే ఉన్నాయని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య గురించి నిన్న తాను, హరీష్ రావు మాట్లాడితే ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని పేర్కొన్న అక్బరుద్దీన్ ఈ గ్యాప్‌లోనే నగరంలో 3 హత్యలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. దీన్ని బట్టే అర్థమవుతోంది హైదరాబాద్ నగరంలో లా అండ్ ఆర్డర్ ఎంతగా పని చేస్తోందన్నది అంటూ విమర్శలు గుప్పించారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల పని నేరస్థులను పట్టుకోవడం అని కానీ వాళ్లు రాత్రి అయితే కనిపించిన వాళ్లందరి మీద లాఠీఛార్జ్ చేస్తున్నారంటూ అక్బరుద్దీన్ మండిపడ్డారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులన్నది క్రిమినల్స్‌ను పట్టుకోవడానికని సామాన్యులపై లాఠీ ఛార్జ్ చేయడానికి కాదని హెచ్చరించారు. పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ పగటి పూట పడుకుంటున్నారని అందుకే హత్యలు పగటిపూట జరుగుతున్నాయని ఎత్తిపొడిచారు. అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో ఆస్పత్రులకు వెళ్తున్న వారిపై, ఐటీ ఉద్యోగులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. సామాన్యులపై లాఠీఛార్జ్ చేయడం కాకుండా క్రిమినల్స్ మీద.. గంజాయి తరలించేవాళ్లను కొట్టాలంటూ అక్బరుద్దీన్ సూచించారు. మరోవైపు హైదరాబాద్‌లో ప్రతి పోలీస్ స్టేషన్‌కు మామూళ్లు వెళ్తున్నాయంటూ అక్బరుద్దీన్ కీలక ఆరోపణలు చేశారు.

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ మరణాలపై రచ్చ

ఇప్పటికే పోలీసులు విచారణ జరుపుతుండగా.. మరోవైపు కేంద్ర హోంశాఖ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన కమిటీ కోచింగ్ సెంటర్ ఘటన, మరణాలకు కారణం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వనుంది.

నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఈ కమిటీకి కేంద్రం గడువు విధించింది. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోమ్), ఢిల్లీ ప్రభుత్వం, స్పెషల్ సీపీ, ఢిల్లీ పోలీస్, అగ్నిమాపక సలహాదారు, జాయింట్ సెక్రటరీతో కూడిన కమిటీ 30 రోజులలోపు తన నివేదికను సమర్పించాలని ప్రభుత్వం కోరింది.

రావూస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనం బేస్‌మెంట్‌లో వరదలు రావడంతో శనివారం సాయంత్రం ముగ్గురు ఐఏఎస్ ఔత్సాహికులు ప్రాణాలు కోల్పోయారు. బాధితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయా యాదవ్, తెలంగాణకు చెందిన తాన్యా సోని, కేరళకు చెందిన నవీన్ డాల్విన్‌లుగా గుర్తించారు. భారీ వర్షాలకు సెల్లార్ లోని కోచింగ్ సెంటర్ లైబ్రరీ నీటిలో మునిగిపోయింది. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తోటి విద్యార్థులు నిరసనలకు దిగారు. దీంతో ప్రభుత్వాలు ఇరుకునపడ్డాయి.

## సెల్ ఫోన్ల రికవరీ కోసం

# ప్రత్యేక టీం ఏర్పాటు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లా పరిధిలో పోగొట్టుకున్న 411 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత




**జగిత్యాల :** జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్లు రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు..ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే అఇఎఖీ పోర్టల్ ( ష్ట్రబిబిజూబ://లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా ఎస్పీ సూచించారు..

# కార్పొరేషన్ గ్రాంట్ తోపాటు ఎస్డీఎఫ్ గ్రాంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి విజ్ఞప్తి



**జగిత్యాల :** :కార్పొరేషన్ గ్రాంట్ నుండి 1కోటి 24 లక్షలు తోపాటు ఎస్డీఎఫ్ గ్రాంట్ నుండి 3 కోట్ల 50 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రవ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాద్ లో వారి నివాసం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 7 కోట్ల నిధులతో సీడు ప్రాసెసింగ్ ప్లాంట్ మంజూరు అయిందని,70 శాతం పనులు పూర్తయ్యాయని సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ కి కార్పొరేషన్ గ్రాంట్ 3 కోట్ల 50 లక్షలు మరియు ఎస్డీఎఫ్ గ్రాంట్ నుండి 3 కోట్ల 50 లక్షలు కేటాయించడం జరిగిందని,70 శాతం పనులు పూర్తి అయ్యాయని,ఎన్నికల కోడ్ కారణం గా విడుదల కాకుండా ఆగిపోయిన కార్పొరేషన్ గ్రాంట్ నుండి 1కోటి 24 లక్షలు మరియు ఎస్డీఎఫ్ గ్రాంట్ నుండి 3 కోట్ల 50 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని, తద్వారా షెడ్డు పనులు,యంత్రాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఎంతోమంది రైతులకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రాన్ని అందజేశారు.

## వాల్మీకి ఆవాసం -(సేవాభారతి) అందిస్తున్న

# సేవలు ప్రశంసనీయం

- జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత
- వాల్మీకి ఆవాసంలో పిల్లలకు పుస్తకాలను అందజేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్
- ఇలాంటి కార్యక్రమాలు జీవితానికి సంతృప్తినిస్తుంది



**జగిత్యాల :** :వాల్మీకి ఆవాసం -(సేవాభారతి) అందిస్తున్న సేవలు ప్రశంసనీయం జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ కొనియాడారు.. సోమవారం జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసం లోని పిల్లలకు పుస్తకాల అవసరాల దృష్ట్యా విషయం తెలుసుకొని పిల్లలకు జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ పుస్తకాలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం -(సేవాభారతి) అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అభినందించారు.అన్ని దానల్లో కెల్ల విద్యాదానం చాల గొప్పది..!ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే చదువుని వదిలిపెట్టకుడదని పిల్లలకు చెప్పారు.మీరంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,మునుముందు వాల్మీకి ఆవాసం సంస్థకు ఎప్పుడు సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,అవాస కార్యదర్శి మధన్ మోహన్ రావు,మాజీ ఏఎంసీ డైరెక్టర్ చెట్ పెల్లి మోహన్ రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్,సెక్రటరీ ప్రతాప్,నాయకులు భగవాన్,చరణ్,మనోజ్,మణికంత తదితరులు పాల్గొన్నారు...




## ఓదెల సినిమా కోసం
# బోనం ఎత్తిన తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ అవ్వడానికి సిద్ధం అవుతుంది. అయితే హైదరాబాద్ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో నటిస్తుండగా.. మహదేవ్‌కు పరమభక్తురాలిగా కనిపించనుంది. ఓదెల సద్గుణ రక్షకురాలిగా ఇందులో కనిపించనుంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

## విజయభాస్కర్ దర్శకత్వంలో
# ఉషా పరిణయం




నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఉషా పరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో శ్రీకమల్, తన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్యతారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దర్శకుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 'సాయి ద రియల్‌హీరో.. సాయి దుర్గ తేజ్ హీరోగానే కాకుండా సమాజం గురించి కూడా ఆలోచిస్తాడు. పద్నాలుగేళ్ల తరువాత సాయిను చూస్తున్నాను. సాయిని 14 ఏళ్ల క్రితం పవన్‌కల్యాణ్ గారి నిర్మాణ సారథ్యంలో నేనే హీరోగా ఇంట్రడ్యూస్ చేయాలి కానీ కుదరలేదు. ఆ రోజు ఎంత వినయంగా, సంస్కారంతో ఉన్నాడో.. ఈ రోజు అలాగే ఉన్నాడు, చిరంజీవి గారి దగ్గర ఉన్న ప్రేమ సాయిలో కనిపించింది. మా టీమ్‌ను ఎంకరైజ్ చేయడానికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. నాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మా ఫ్యామిలీ సపోర్ట్‌తో ఈ సినిమా నిర్మించాను. ఈ చిత్రానికి ధ్రువన్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు.

సతీష్ ఫోటోగ్రఫీ ఈసినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. తన్వీ చాలా కంఫర్టబుల్ హీరోయిన్. కాశ్మీర్‌లో ఎంత ఇబ్బందైనా అంత చలిలో కూడా ఎంతో సహకరించింది. సినిమాలో టెక్నీషియన్స్, ఆర్టిస్ట్ కూడా ఎంతో ఓన్ చేసుకుని ఈ సినిమా చేశారు' అన్నారు. హీరో శ్రీకమల్ మాట్లాడుతూ 'అందరి పూర్తి సహకారంతో ఓ మంచి సినిమాను అందిస్తున్నాం. అనుకున్న టైమ్ కంటే ముందే షూటింగ్‌ను పూర్తిచేశాం. సాయి దుర్గ తేజ్‌కు నేను అభిమానిని. ఆయన రావడం ఎంతో మధురానుభూతి. ఈ సినిమాను అందరూ థియేటర్‌లో చూసి మమ్ములను ఎంకరైజ్ చేయాలని కోరుకుంటున్నాను. నాన్న గారి పేరు నిలబెట్టడానికి ప్రయత్నిస్తాను. తాన్వీ ఆకాంక్ష.. చాలా మంచిగా పెంచారు.

చాలా కంఫర్టబుల్ నో ప్రాబ్లమ్ గర్ల్. ఆమెతో మళ్లీ మళ్లీ పనిచేయాలని కోరుకుంటున్నాను. మా చెల్లి, బావ ఈ సినిమా నిర్మాణంలో ఎంతో సహకరించారు. అందరికి సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

## డబుల్ ఇస్మార్ట్ నుంచి
# మరో పాట విడుదల




ఉస్తాద్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో ,కావ్య థాపర్ కథానాయికగా తెరకెక్కిన మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో వేగం పెంచుతూ రెండు పాటలను విడుదల చేసి సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేసింది. తాజాగా ఇప్పుడు ఈ చిత్రం మూడో సింగిల్ 'క్యా లఫ్డా' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్', సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత' అదిరిపోయే స్పందనను రాబట్టుకోగా ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'క్యా లఫ్డా' ప్రోమోతోనే మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన పాట కూడా వాటిని మించేలా మంచి మెలోడియస్‌గా ఉంది. మణిశర్మ మార్క్ వినిపించింది. అంతేకాదు విజువల్స్ పరంగా పరి తన గురువు ఆర్జీవీని అట్టే దించేసినట్లు ఆ క్లోజప్ షాట్లు చూస్తే ఇట్టే తెలిసి పోతుంది. పాటలో రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ వండర్ ఫుల్‌గా కుదిరింది. ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ బాధ్యతను నిర్వర్తించారు.

# నిర్మాత ఉప్పలపాటి సూర్యనారాయణ కన్నుమూత



తెలుగు సినీ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత, సూపర్‌స్టార్ కృష్ణ బావ, మహేష్ బాబు మామ ఉప్పలపాటి సూర్య నారాయణ కన్నుమూశాడు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. ఆయన మరణంతో టాలీవుడ్ ఇండస్టీ శోక సంద్రంలో మునిగిపోయింది. సూర్యనారాయణ బాబు కృష్ణా జిల్లాలోని రిమ్మనపూడి అనే గ్రామంలో జన్మించారు. కృష్ణ రెండవ చెల్లి లక్ష్మి తులసిని పెళ్లి చేసుకున్న అతడు పద్మావతి ఫిలిమ్స్ బ్యానర్ స్థాపించి సినీ రంగంలోకి అడుగుపెట్టాడు. నిర్మాతగా ఆయన తెలుగుతో పాటు కన్నడ, హిందీలో భాషల్లో 24 సినిమాలను నిర్మించాడు. సూపర్ స్టార్ కృష్ణతో కలిసి కురుక్షేత్రం, మనుషులు చేసిన దొంగలు, దొంగల దోపిడి సినిమాలు చేసిన సూర్యనారాయణ మహేష్ బాబు, రమేశ్ బాబులతో 'బజారు రౌడీ' సినిమాను నిర్మించారు. ఇంకా ఇవే కాకుండా అల్లుడు దిద్దిన కాపురం, శంఖారావం, అన్నదమ్ముల సవాల్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెలుగు ఇండస్ట్రీక్రి అందించాడు.ఇక సినిమాతో పాటు రాజకీయాల్లో కూడా తన లక్ ను పరీక్షించుకున్నారు. అప్పట్లో గుడివాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్టీఆర్ పై పోటీ చేసి వార్తల్లో నిలిచారు. ఆ ఎన్నికలలో ఎన్టీఆర్ పై చిత్తుచిత్తుగా ఓడిపోయారు. అనంతరం చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు.

## అభిమాని ఇంటిముందు
# అమితాబ్ విగ్రహం

### గూగుల్ గుర్తింపుతో వెలుగులోకి



బాలీవుడ్ విలక్షణ నటుడు అమితాబ్ బచ్చన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న సంగతి తెలిసిందే! కొందరు అభిమానులు ఆయనపై ప్రత్యేక అభిమానం చాటుకుంటారు. కోల్‌కత్తాలోని శ్రీ ధార్ రాయ్ రోడ్ ప్రాంతంలో ఆయనకు గుడి కూడా కట్టారు. ఇప్పుడు మరో అభిమాని ఆయనపై ఉన్న ప్రేమాభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నాడు. న్యూజెర్సీకి చెందిన గోపీసేథ్ దాదాపు రెండేళ్లక్రితం తన నివాసం ఎదుట అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు. రెండేళ్ల తర్వాత ఇది గూగుల్ గుర్తింపు పొందింది. పర్యాటక ప్రాంతంగా గూగుల్ దీనిని గుర్తించింది. ఈ విషయంపై గోపీసేథ్ ఆనందం వ్యక్తంచేశారు. 'మా నివాసం ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారింది. దానికి కారణమైన అమితాబ్ విగ్రహానికి ధన్యవాదాలు. గూగుల్ గుర్తింపు కారణంగా రోజురోజుకీ పర్యటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ విగ్రహాన్ని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఎంతోమంది ఇక్కడికి వస్తున్నారు. అమితాబ్ తమలో ఏవిధంగా స్ఫూర్తి నింపారో తెలియజేస్తూ పలువురు గ్రీటింగ్ కార్డులు వదిలివెళ్తున్నారు. ఇక్కడికి వచ్చిన చాలామంది ఫ్యాన్స్ విగ్రహంతో ఫొటోలు, వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అలా మా ఈ ప్రాంతానికి మరింత ప్రజాదరణ సొంతమైంది' అని గోపీసేథ్ తెలిపారు. ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గోపీ న్యూజెర్సీలోని ఎడిసన్ సిటీలో నివాసం ఉంటున్నాడు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకూ బచ్చన్ అంటే అభిమానం. అందులో భాగంగానే 2022లో తన ఇంటి ముందు అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటుచేశాడు. '1991లో తొలిసారి అమితాబ్‌ను కలిశా. అప్పటి నుంచి ఆయనకు వీరాభిమానిని అయ్యా. నా కుటుంబానికి ఆయన దేవుడితో సమానం. ఆయన నాలో ఎంతో స్ఫూర్తి నింపారు. అందుకే నా ఇంటిముందు ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశా' అని ఓ సందర్భంలో ఆయన తెలిపారు.



## మిస్టర్ బచ్చన్ టీజర్‌పై
# పెదవి విరుపులు




దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కాంబినేషన్ లో వస్తున్న 'మిష్టర్ బచ్చన్' టీజర్ విడుదలైంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని నిర్మిస్తోంది. టీజర్ ఫంక్షన్ కి రవితేజ వస్తాడు అనుకున్నారు, కానీ అతను రాలేదు. మామూలుగానే దర్శకుడు హరీష్ శంకర్ తన మాటలతో, సామాజిక మాధ్యమాల్లో వివాదాలతో ఉంటూ వస్తూ ఉంటాడు. అందుకేనేమో టీజర్ కన్నా, అతను మీడియా వాళ్ళతో మాట్లాడిన మాటలే ఎక్కువ వైరల్ అయినట్టుగా కనపడుతోంది.అందుకే 'మిష్టర్ బచ్చన్' టీజర్ కూడా అంత గొప్పగా లేకపోవటంతో, టీజర్ ని ఎవరూ పట్టించుకోలేదు. హరీష్ శంకర్ వ్యాఖ్యలు, వివాదాల మాటలే ఎక్కువగా అందరినీ ఆకర్షించాయని అనుకుంటున్నారు. ఈ 'మిష్టర్ బచ్చన్' సినిమా ఇంతకు ముందు అజయ్ దేవగన్ నటించిన 'ది రైడ్' సినిమాకి అనువాదంగా చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఎక్కువగా ప్యాకేజీలో హరీష్ శంకర్ తీశాడని పరిశ్రమలో వినిపిస్తున్న మాట. అందుకనే ఈ సినిమాపై అంతగా ఆశలు పెట్టుకొనవసరం లేదు అని కూడా అంటున్నారు. టీజర్ ఫంక్షన్ కి రవితేజ రాకపోవటంతో రకరకాలుగా మాట్లాడు కుంటున్నారు. రవి తేజకి ఈ సినిమా ఫలితం ముందే తెలుసు, అందుకే రాలేదు అని, లేదు అతనికి ప్రొడక్షన్ హౌస్ కి మధ్య ఇంకా కొన్ని విషయాలు తేలలేదు అందుకని రాలేదు, అని అక్కడికి వచ్చిన వాళ్ళు మాట్లాడుకోవటం కనిపించింది. రవితేజ రాకపోవటంతో వచ్చిన అభిమానులు చాలా నిరాశ పడ్డారు. టీజర్ లో సినిమా గురించి ఇంకా కొంచెం రివీల్ చేస్తే బాగుండేది, హరీష్ శంకర్ టీజర్ లో విషయం చూపించలేకపోయారు అని కూడా అంటున్నారు.

# పిట్టంపల్లి, తలభాయ్ గూడెం సీసీ రోడ్డుకు

# ముహూర్తం ఎప్పుడో.?

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి గ్రామస్థుల ఆవేదన
## - బీఆర్ఎస్ ఐదో వార్డు మాజీ సభ్యుడు కత్తుల కిరణ్ కుమార్ విజ్ఞప్తి

నల్గొండ (ప్రశ్న న్యూస్) నల్గొండ జిల్లాలోని పిట్టంపల్లె నుంచి తలభాయ్ గూడెం వెళ్లే దారిలో మట్టి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఆ దారి సుమారు మూడు 3 కిలోమీటర్ల దూరం వరకు ఉంటుందని ఇంత సుదీర్ఘ దూరంలో గ్రామస్థులకు రైతులకు వర్షా కాలం సందర్భంగా మట్టి రోడ్డులో ఆస్పత్రులకు ప్రయాణం తీవ్ర నరకయాతన అవుతుందని స్థానిక బీఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ కత్తుల కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఊర్లో రైతులకు వ్యవసాయం చేసే క్రమంలో విష సర్పాలు , విష కీటకాలతో ప్రాణాపాయం సంభవించినప్పుడు గ్రామంలోకి అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉందని తీవ్ర మనోవేదన వెలిబుచ్చారు. జిల్లా మంత్రిగా , రోడ్లు రహదారుల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకుని గ్రామానికి సీసీ రోడ్డును వెంటనే మంజూరు చేయించి రోడ్డు వేయించాలని గ్రామస్తులు గట్టిగా కోరుతున్నారు. తమ గ్రామానికి సీసీ రోడ్డు వేస్తే ప్రజా ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని ,



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినీ తలుచుకుంటామని పల్లె వాసులు రైతులు అన్నారు. గ్రామం భాస్కర్ల బాయ్ టీఆర్ఎస్ మాజీ ఐదోవవార్డ్ నెంబర్ కత్తుల కిరణ్ కుమార్ మండలం కట్టంగూర్ జిల్లా నల్గొండ అద్దంకి



బైపాస్ నుండి పిట్టంపల్లికి వెళ్లే దారి సుమారు మూడు కిలోమీటర్ల దూరం కు వెళ్లే దారి ఒక రైతుకు ప్రమాదం జరిగిన గర్భిణి స్త్రీకి ప్రమాదం జరిగిన అంబులెన్స్ రావడానికి అయినా నరకయాతన అనుభవిస్తున్న మా



గ్రామ ప్రజలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళు_న్నాము దయచేసి త్వరలో రోడ్డు వేయగలరు ఇట్లు మీ కత్తులకిరణ్ కుమార్ మాజీ వార్డ్ నెంబర్ గ్రామం భాస్కర్ల బాయ్

# కబ్జాకు గురైన

# ప్రభుత్వ భూమి స్వాధీనం

## - కబ్జాలపై ఓజిలి తాసిల్దార్ నాంచారయ్య ఉక్కుపాదం
## - "ప్రజా ప్రశ్న" దినపత్రికను అభినందించిన మండల ప్రజలు



ఓజిలి ( ప్రశ్న న్యూస్) బాధ్యతాయుతమైన జర్నలిజంతో" ప్రజా ప్రశ్న" తెలుగు జాతీయ దినపత్రిక ప్రచురించిన ఓ కథనానికి భారీ స్పందన వచ్చింది. "ప్రజా ప్రశ్న తెలుగు జాతీయ దినపత్రిక" రాసిన ఓ కథనం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగింది. "ప్రజా ప్రశ్న" తెలుగు జాతీయ దినపత్రిక రాసిన కథనంపై ఓజిలి తాసిల్దార్ నాంచారయ్య వెంటనే స్పందించి రూ.కోట్ల రూపాయలు విలువైన భూమి ప్రభుత్వం చేజారకుండా ఆపగలిగారు. ఓజిలి మండలం లోని కర్ర బొల్లువోలు గ్రామపంచాయతీ పరిధిలోని 15 ఎకరాలు ఆక్రమణకు గురైన అంశంపై "ప్రజా ప్రశ్న జాతీయ తెలుగు దినపత్రిక "' మెయిన్‌లో వచ్చిన 'దర్జాగా కబ్జా.? అనే శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీనిపై స్పందించిన ఓజిలి తాసిల్దార్ నాంచారయ్య విచారణకు ఆదేశించారు. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. ఓజిలి మండలం లోని కర్ర బల్లవోలు సమీపాన గల సర్వే నంబర్ గల భూమి ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. వీఆర్వో మస్తానయ్య రెవెన్యూ సిబ్బందితో కలిసి భూమిలో హెచ్చరికబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో మండల ప్రజలు ప్రజా ప్రశ్న తెలుగు జాతీయ దినపత్రిక ను ప్రత్యేకంగా అభినందించారు. నిజాయితీగా నిక్కచ్చిగా వార్తలు రాయడం "ప్రజా ప్రశ్న" దినపత్రిక వల్లే సాధ్యమవుతుందని పత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను కాపాడడంలో తాసిల్దార్ నాంచారయ్య ను విఆర్ఓ మస్తానయ్యను ప్రత్యేకంగా మండల ప్రజలు, కర్ర


ప్రజాప్రశ్న

దర్జాగా కబ్జా

- కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

బల్లవోలు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, అభినందించారు. ఈ సందర్భంగా విఆర్ఓ మస్తానయ్యను మాట్లాడుతూ ఇది ప్రభుత్వ భూమి దీంట్లో ప్రవేశించిన ఆక్రమించిన కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# పైకి మినరల్ లోపల జనరల్ కూల్‌గా దోపిడి

- "విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు
- అనుమతులు లేనివే ఎక్కువ
- తూతూమంత్రంగా పరీక్షలు
- కళ్లుమూసుకున్న అధికారులు
- అడ్డగోలుగా వాటర్ ప్లాంట్ కేంద్రాల ఏర్పాటు
- నిబంధనలు గాలికి వదిలేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం,
- శుద్ధ జలం అంతా అబద్ధం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- యథేచ్ఛగా సాగుతున్న మంచి నీళ్ల దందా"

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**



నీరు నిత్య, అత్యవసరం నిద్ర లేస్తుండగానే నీటి అవసరం పుడుతుంది. పడుతుంది. ఆ నీటినే వ్యాపార వస్తువుగా మార్చి కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. మినరల్ వాటర్ పేరుతో ఏమాత్రం శుద్ధి చేయనినీటిని క్యాన్లలో నింపి ప్రజలకు అంటగడుతున్నారు. బోరునీటినే విక్రయిస్తూ నిలువునా దోచుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు నోరుమెదపకుండా మిన్నకుండిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మినరల్ వాటర్ వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నాయి. కొంత మంది వ్యాపారులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మినరల్ వ్యాపారం ముసుగులో కూల్‌గా దోపిడీ చేసేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మంచినీరు కూడా కలుషితం అయిపోతున్నది. దీంతో హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాలతో పాటు పల్లెవాసులు కూడా అత్యధిక శాతం శుద్ధి జలాలపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం మందికి పైగా ప్రజలు మినరల్ వాటర్‌నే ఉపయోగిస్తున్నారంటే రాష్ట్రంలో మినరల్ వాడకం ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టంగా అర్థమవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొంతమంది తక్కువ పెట్టుబడితో నాణ్యత లేని మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా భూగర్భజలాలను తోడేస్తున్నారు. అవే జలాలకు మినరల్ వాటర్ పేరు తొడిగి వాటికి ధర నిర్ణయించి ప్రజలకు విక్రయిస్తున్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో నాణ్యత లేని జలాలను ఉపయోగిస్తున్న ప్రజలు కొన్ని సందర్భాల్లో విలువైన ఆరోగ్యాలను కోల్పోవాల్సి వస్తోంది. ప్రత్యేకించి మినరల్ వాటర్ అమ్మకాలు రెండింతలు పెరగడంతో ఆయా ప్రాంతాల్లో మరెన్ని ప్లాంట్‌లను ఏర్పాటు చేసి బోగస్ కంపెనీల పేరుతో వాటర్ బాటిళ్లపై స్టిక్కర్లు అంటించి బ్రాండెడ్ కంపెనీలా మినరల్ వాటర్‌లా అమ్మకాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్, కూకట్ పల్లి రైల్వేస్టేషన్‌లు, బస్టాండ్లు, హోటళ్లలో అత్యధిక శాతం గుర్తింపు లేని కంపెనీ మినరల్ వాటర్‌నే సరఫరా చేస్తున్నారంటే



రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరుతో అక్రమ వ్యాపారాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజుకు కోట్లకు పైగా రాష్ట్రంలో మినరల్ అమ్మకాలు జరుగుతున్నాయి. వాటిలో 70 శాతం పైగా వ్యాపార సంస్థలకు అనుమతులు లేవు. మిగిలిన 30 శాతం కంపెనీలకు సంబంధించి కూడా మరో 8 శాతం కంపెనీలు కనీస నిబంధనలను పాటించడం లేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మినరల్ వాటర్ ప్లాంట్‌లపై గాని, ఆయా వ్యాపార సంస్థలపై గాని కనీస తనిఖీలు కూడా చేపట్టకపోవడం పలు సందేహాలకు దారి తీస్తోంది. కొన్ని కంపెనీలు అనుమతులు తీసుకోకుండా మినరల్ వాటర్‌ను తయారు చేసి అమ్మకాలు జరుపుతుండడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా ఆవిరైపోతుంది. అదే అధికారులు తనిఖీలు చేసి ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తే నాణ్యమైన వాటర్ అందుబాటులో ఉండడంతో పాటు ప్రభుత్వానికి కూడా మరింత ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది. ఆ దిశగా అధికారులు అడుగులు వేయక పోవడం, నకిలీ సంస్థలపై ఉక్కుపాదం మోపకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

# చంద్రబాబు పాలనలో

# రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

## - తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి
## - చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఐదు సంతకాలు



ఓజిలి ( ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాలనలో రాష్ట్రం , సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమవుతుందన్నారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే మేగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు, ఫింఛను రూ. 4వేలకు పెంపు, నైపుణ్య గణన, అన్న క్యాంటిన్లు పునరుద్ధరణలపై సంతకాలు చేశారన్నారు. చంద్ర బాబునాయుడు సహాయ సహకారాలతో ఇచ్చిన మాట ప్రకారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం నియోజకవ ర్గాన్ని , ఓజిలి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని అన్నారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతోంది. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించబోతున్నారు. గతంలో ఉద్యోగాలు లేకుండా యువత ఎన్నో ఇబ్బందులు పడ్డారు. యువత కోసం ఉద్యోగాలు మెగా డీఎస్ తీసుకురావడం సంతోషంగా ఉన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఆయన తన సత్తా చూపిస్తున్నారు. నేతలు ఎంత మంది ఉన్నా. జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదనిఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు.

# తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

## - జిఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల గుర్తింపు
## - మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై కేసు నమోదు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపులో అక్రమాలు జరిగాయని గుర్తించిన అధికారులు కేసు నమోదుచేశారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు కీలక పాత్ర పోషించారని కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో వందకోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు భావిస్తున్నారు. దాదాపు 75 కంపెనీలు ఇందులో భాగమై ఉన్నట్టు తేల్చారు. సాఫ్ట్‌వేర్ లో మార్పులు చేసి కుంభకోణానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలింది. ఇందులో తెలంగాణల బేవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉందని సమాచారం. ఇందతా అప్పట్లో సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ సూచనలతోనే ట్యాక్స్ పేమెంట్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఇతర చర్యలు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. అందుకే ఈ కేసులో సోమేష్‌కుమార్‌తోపాటు ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, పిలాంటో టెక్నాలజీస్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ. 1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ. 400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ. 25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపు దారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది. బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడించింది. మరోవైపు ఐఐటీ హైదరాబాద్ నిర్వహణలో ఉన్న డేటాబేస్, ఆడిట్ అప్లికేషన్ల గురించి సీడాక్ నుంచి సైతం వాణిజ్యపన్నుల శాఖ నివేదిక తెప్పించింది. ఈనేపథ్యంలో సీడాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారుల మధ్య జనవరి 30న ఒక సమావేశం జరిగింది. 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్ నుంచి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొ. శోభన్‌బాబుకు తరచూ ఆదేశాలు వచ్చేవని ఆ సమావేశంలో వెల్లడైంది. ఆ గ్రూప్‌లో సోమేశ్‌కుమార్, కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ సభ్యులుగా ఉన్నట్లు తేలింది. వాట్సప్ గ్రూప్ ఏర్పాటు వెనక ఉద్దేశం గురించి వాణిజ్యపన్నుల శాఖ మరోసారి కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల నుంచి వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ పర్యవేక్షణలోనే ఏర్పాటైన ఆ గ్రూప్‌ను 2022 డిసెంబరులోనే నిలిపివేశామని వారిద్దరు సమాధానమిచ్చారు. అయితే 2024 ఫిబ్రవరి వరకు ఆ వాట్సప్ గ్రూప్‌లో కార్యకలాపాలు నడిచాయని తేలడంతో ఫొటోలు, వీడియోలతో కూడిన చాట్ హిస్టరీని సమర్పిం చాలని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు వారిద్దరికి అత్యవసర మెమో జారీ చేశారు. ఐజీఎస్టీ నష్టాలకు సంబంధించిన పలు నివేదికలను వాటిలో గుర్తించారు. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల కేసుల్లోనూ రిజిస్ట్రేషన్లను రద్దు చేయొద్దనే ఆదేశాలున్నట్లు తేలింది. వారిద్దరి సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులు జప్తు చేశారు. వారిద్దరు హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ సక్రమంగా జరిగేలా చూసేం దుకు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌ను మార్చాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ లేఖ రాసింది. అలాగే అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనల మేరకే తాము నడుచుకున్నామని పేర్కొంటూ అందుకు సంబంధించిన కొన్ని ప్రతుల్ని వాణిజ్యపన్నుల శాఖకు ఐఐటీ హైదరాబాద్ పంపించింది. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటీ సుల గురించి మాత్రమే ఆ ప్రతుల్లో ఉన్నట్లు తేలింది. కాశీవిశ్వేశ్వరరావు చెప్పినట్లు ఐజీఎస్టీకి సంబంధించి లేకపోవడం గమనార్హం. ఫోరెన్సిక్ ఆడిట్‌కు సంబంధించి సీడాక్ తుదినివేదిక ప్రకారం.. 75 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన కార్యకలాపాల్ని ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు గుర్తించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588